neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 07 సోమవారం సెప్టెంబర్ 2026 సంపుటి : 22 సంచిక :287 పేజీలు 12 వెల : 5/-

ఐక్యరాజ్యసమితి కొత్త ప్రపంచ మ్యాప్ కు

## భారత్ ఓకే... కానీ...!

● సరిహద్దులు, ప్రాదేశిక సమగ్రత విషయంలో రాజీపడేది లేదని తేల్చిచెప్పిన వైనం

ప్రపంచ పటాల (వరల్డ్ మ్యాప్) విషయంలో ఐక్యరాజ్యసమితి (ఐరాస) సాధారణ సభలో ప్రవేశపెట్టిన ఓ కీలక తీర్మానానికి భారత్ మద్దతు పలికింది. ప్రపంచ పటాల్లో ఖండాలు, దేశాల సైజులను మరింత కచ్చితంగా, యథార్థంగా చూపించాలన్న ఈ తీర్మానానికి అనుకూలంగా ఓటు వేసిరాద్దుల విషయంలో తమ వైఖరిలో ఎలాంటి మార్పు ఉండబోదని గట్టిగా స్పష్టం చేసింది. శతాబ్దాలుగా ప్రపంచ వ్యాప్తంగా వాడుకలో ఉన్న 'మెర్కేటర్ ప్రొజెక్షన్' మ్యాప్ ల్లో భూమధ్యరేఖకు దూరంగా ఉన్న ప్రాంతాలు వాస్తవం కంటే పెద్దవిగా కనిపిస్తాయి.

# 'దిమాగీ నక్సల్' పిల్ ఇచ్చా..

# వాళ్లంతా బయటకొచ్చారు

● 'దిమాగీ నక్సల్' అనే హోమియోపతి మాత్రతో విమర్శకుల అసలు రంగు బయటపడిందన్న మోదీ

● గత ప్రభుత్వాల హయాంలోని వైఫల్యాలను విద్యార్థులకు వివరించిన ప్రధాని

● 2008 ఆర్థిక సంక్షోభం ఎదుర్కోవడంలో నాటి ప్రభుత్వం విఫలమైందని విమర్శ

● కరోనా, యుద్ధం వంటి సంక్షోభాలను తన ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కొందని వెల్లడి

● భారత్ విఫలం కావాలని కోరుకునే వారి ఆశలు నెరవేరడం లేదని వ్యాఖ్య



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విపక్ష నేతలపై మరోసారి తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. తాను గతంలో ప్రయోగించిన 'దిమాగీ నక్సల్' పదాన్ని పునరుద్ఘాటిస్తూ, అది ఒక హోమియోపతి మాత్రలా పనిచేసి విమర్శకుల అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని వ్యాఖ్యానించారు. నిన్న ఢిల్లీలోని శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ (ఎస్ఆర్‌సీసీ) శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని ప్రసంగించారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, తన ప్రభుత్వ పాలనను, గత ప్రభుత్వాల పనితీరును పోల్చి చూపిస్తూ పదునైన విమర్శలు చేశారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "ఎర్రకోట నుంచి నేను చేసిన ప్రసంగం మీరు విని ఉండొచ్చు. నేను ఎర్రకోట నుంచి 'దిమాగీ నక్సల్' అనే ఒక హోమియోపతి పిల్ ఇచ్చాను. హోమియోపతి సూత్రాల ప్రకారం, చికిత్స ప్రారంభించినప్పుడు మొదట్లో వ్యాధి మరింత తీవ్రమవుతుంది. అదే హోమియోపతి స్వభావం" అని వివరించారు. "అదేవిధంగా, నేను 'దిమాగీ నక్సల్' పిల్ ఇవ్వగానే, దిమాగీ నక్సల్స్ ఒక్కొక్కరుగా బయటకు రావడం మొదలుపెట్టారు. ఈ వ్యాధిని ప్రోత్సహిస్తున్న వారి అసలు రంగును ఇప్పుడు ప్రజలు కూడా చూస్తున్నారు" అని అన్నారు.గతంలో దేశం ఎదుర్కొన్న సంక్షోభాలను నాటి ప్రభుత్వాలు ఎదుర్కొన్న తీరును ప్రధాని తీవ్రంగా విమర్శించారు. "నేను మీకు చాలా విషయాలు చెప్పాను. 'ఇదేంటి? ఇది 140 కోట్ల మంది ప్రజలున్న దేశం. ఇది చాలా సులభం. మోదీ కొత్తగా ఏం చేశారు?' అని కొందరు అనుకోవచ్చు. కానీ అది నిజంగా అంత సులభమా? నేను మిమ్మల్ని మరోసారి పాత రోజుల్లోకి తీసుకెళ్లాలనుకుంటున్నాను" అని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు.



## ధర్నాలు మాని అసెంబ్లీకి రండి.. సమాధానం చెప్పేందుకు మేం సిద్ధం: శ్రీధర్‌బాబు

● బీఆర్ఎస్ నాయకత్వం దిశానిర్దేశం కోల్పోయిందన్న శ్రీధర్ బాబు

● ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని వెల్లడి

● బీఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శ

తెలంగాణలో ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకత్వం పూర్తిగా దిశానిర్దేశం కోల్పోయి పక్కదారి పడుతోందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విమర్శించారు. రోడ్లపై అనవసర ధర్నాలు, మీడియా ముందు మాట్లాడటం మాని నేరుగా అసెంబ్లీ సమావేశాలకు వచ్చి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తాము ప్రతీదానికీ సమాధానం చెబుతామని స్పష్టం చేశారు.



## 2040 వరకు తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం: మహేశ్ గౌడ్

● కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలన మధ్య తేడాపై చర్చకు సిద్ధమన్న మహేశ్ గౌడ్

● కేటీఆర్ సోషల్ మీడియాలో క్షణికానందం పొందుతున్నారని ఎద్దేవా

● తెలంగాణ మట్టిలో బీఆర్ఎస్ అనే మొక్క వాడిపోయిందని వ్యాఖ్య

తెలంగాణ ప్రజల ఆకాంక్షలైన నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తాము పోరాటాలు చేశామని టీపీ సీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కేసీఆర్ రాజీ నామా చేయాలంటూ హైద రాబాద్ లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన మహాధ ర్నాలో మాట్లాడిన ఆయన, వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనకు, పదేళ్ల బీఆర్ఎస్ దుర్మార్గానికి మధ్య తేడాపై ఎక్కడైనా బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, బీఆర్ ఎస్ నాయకులకు ఆ సవాల్‌ను స్వీక రించే ధైర్యం ఉందా? అని నిలదీ శారు. గతంలో కేసీఆర్ చేసిన కొం డంత అప్పులను మోస్తూనే తమ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద పీట వేస్తోందని, దేశంలో ఏ రాష్ట్రం లో లేని విధంగా నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని గుర్తుచేశారు.

## డీజీపీని ఉద్దేశిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేసిన కవిత

● కవితపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కానిస్టేబుల్

● కేవలం సస్పెండ్ చేసి సరిపెట్టారని కవిత మండిపాటు

● కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వ పరువు తీస్తానని హెచ్చరిక



తనపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కానిస్టేబుల్‌ను కేవలం సస్పెండ్ చేసి సరిపెట్టారంటూ తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను దూషిస్తే మూడేళ్ల జైలు శిక్ష పడే చట్టాలు ఉన్నప్పటికీ పోలీసు యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని, సదరు కానిస్టేబుల్‌పై కఠిన చర్యలు తీసుకోకపోతే అంతర్జాతీయ స్థాయిలో ఈ ప్రభుత్వ పరువు తీస్తానని హెచ్చరించారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కవిత, "డీజీపీ గారికి ఇద్దరు కోడళ్లు ఉన్నారు. వారిపై ఇలాగే కామెంట్లు చేస్తే ఊరుకుంటారా?

## హైదరాబాద్‌లో 'అహింసా స్థూపం'..

### ఆవిష్కరించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

● హైదరాబాద్ మియాపూర్‌లో 'అహింసా స్థూపం' ఏర్పాటు

● అహింస బలహీనత కాదని, అదొక గొప్ప బలమని కిషన్ రెడ్డి వ్యాఖ్య

● స్థూపం ఏర్పాటులో చొరవ తీసుకున్న జైన మహిళలను కొనియాడిన కేంద్రమంత్రి

● వికసిత్ భారత్ లక్ష్య సాధనకు ఐక్యత అవసరమని పిలుపు

● సాంకేతికతతో పాటు సాంస్కృతిక విలువలను కాపాడుకోవాలని యువతకు హితవు



కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆదివారం హైదరాబాద్‌లోని మియాపూర్‌లో 'అహింసా స్థూపం' ఆవిష్కరించారు. శాంతి, అహింస అనే గొప్ప సందేశాన్ని సమాజంలో మరింత బలంగా చాటిచెప్పేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఇది కేవలం ఒక కట్టడం ఆవిష్కరణ కాదని, శాంతి, అహింస వంటి కాలాతీతమైన సిద్ధాంతాలను పరిరక్షించి, భవిష్యత్ తరాలకు అందించే గొప్ప ప్రయత్నమని స్పష్టం చేశారు. భగవాన్ మహావీరుడి సందేశమైన 'పరస్పరోపగ్రహో జీవానామ్' అనే సూక్తికున్న ప్రాధాన్యతను ఆయన వివరించారు.

...మిగతా 2 లో...

అసెంబ్లీ సమావేశాల తర్వాత రోడ్డెక్కనున్న కేసీఆర్..

## భారీ ప్రజా ఉద్యమానికి పిలుపు

● కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా కేసీఆర్ భారీ ఉద్యమం

● కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులపై నిర్లక్ష్యమే ప్రధాన కారణమన్న హరీశ్ రావు

● సీఎం రేవంత్ భాష వల్లే కేసీఆర్ సభకు రావట్లేదన్న వెల్లడి

● అసెంబ్లీ లోపల, బయట సర్కారును నిలదీయాలని బీఆర్ఎస్ నిర్ణయం

● ముందు రేవంత్ రాజీనామా చేయాలని డిమాండ్



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ సిద్ధమైంది. సోమవారం ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల తర్వాత, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేరుగా భారీ ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించనున్నారని పార్టీ ప్రకటించింది. ఆదివారం ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. సమావేశం అనంతరం వివరాలను అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మీడియాకు వెల్లడించారు.

...మిగతా 2 లో...

ప్రైవేటీకరణ అంటూ కథనాలు..

## క్లారిటీ ఇచ్చిన ఇస్రో

● ప్రైవేటీకరణ వార్తలను ఖండించిన భారత అంతరిక్ష సంస్థ

● మా పాత్ర తగ్గదు, మరింత కీలకమవుతుందని స్పష్టీకరణ

● అధునాతన పరిశోధనలపై దృష్టి పెడతామన్న ఇస్రో

● ప్రైవేట్ రంగ భాగస్వామ్యం సామర్థ్యాన్ని పెంచడానికేనని వెల్లడి

● 2035 నాటికి భారతీయ అంతరిక్ష్ స్టేషన్ ఏర్పాటు లక్ష్యంగా

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)ను ప్రైవేటీకరిస్తున్నారంటూ గత కొద్ది రోజులుగా మీడియాలో వస్తున్న ఊహాగానాలకు సంస్థ ఆదివారం పూర్తి స్థాయిలో తెరదించింది. ఇస్రోను ప్రైవేటీ కరించే ఆలోచన లేదని, దేశ అంతరిక్ష ప్రయోగాలలో దాని ప్రాధాన్యం ఎప్పటికీ తగ్గదని స్పష్టం చేసింది. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేసింది.

## హైదరాబాద్‌లో ట్రాన్స్‌జెండర్ల ఆగడాలపై డీజీపీ సీవీ ఆనంద్ సీరియస్

● ట్రాన్స్‌జెండర్ల బలవంతపు వసూళ్లపై స్పెషల్ డ్రైవ్‌కు డీజీపీ ఆదేశం

● గతంలోనూ ఇలాంటి దందాలను అరికట్టామని వెల్లడి

● చింతల్‌లో గృహప్రవేశం వద్ద రూ. 50 వేలు డిమాండ్ చేసిన ఘటన వైరల్

● ప్రభుత్వ ప్రోత్సాహంతో పలువురు ట్రాన్స్‌జెండర్లు మంచి పేరు తెచ్చుకున్నారని ప్రశంస

● అన్ని కమిషనరేట్ల పరిధిలో తనిఖీలు చేపట్టాలని పోలీసులకు సూచన



కొందరు ట్రాన్స్‌జెండర్లు శుభకార్యాల వద్ద బలవం తంగా డబ్బులు వసూలు చేస్తున్న ఘటనలపై తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తీవ్రంగా స్పందిం చారు. ఇలాంటి బెదిరింపులు, దోపిడీలను అరికట్టే ందుకు రాష్ట్రవ్యాప్తంగా మరోసారి ప్రత్యేక డ్రైవ్ (స్పెషల్ డ్రైవ్) చేపట్టాలని అన్ని కమిషనరేట్ల సీపీలను ఆదేశించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇటీవల హైదరాబాద్‌లోని చింతల్‌లో ఓ గృహప్రవేశ వేడుకలో ట్రాన్స్‌జెండర్లు రూ. 50,000 డిమాండ్ చేసిన ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయిన నేపథ్యంలో డీజీపీ ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# నేరేడుగోమ్ము లో ఈదమ్మ తల్లి బోనాలు

**దేవరకొండ నీలగిరి వార్త**

శ్రావణ మాసంలో తీసేటువంటి బోనాలు ప్రజలందరినీ ఆయురారోగ్యాలు పాడిపంటలు పండాలని ప్రజలందరిపై అమ్మవారి దయా కటాక్షం ఉండాలని ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో తీసే ఈదమ్మ బోనాలు వైభవ వేతంగా నిర్వహిస్తున్నట్లు దేవరకొండ వడ్డెర సంఘం అధ్యక్షులు ఇరగ దిండ్ల కృష్ణ తెలిపారు. ఆదివారం నేరేడు గొమ్ముమ్ము వడ్డెర బస్తి చెందిన మహిళలు బోనాలను ఈదమ్మ తల్లికి సమర్పించారు. భక్తిశ్రద్ధలతో ఉపవాసాలతో బోనాలను ఏర్పాటు చేసిన మహిళలు కాలనీ వీధుల గుండా యువకుల నృత్యాలతో డీజే పాటలతో ఆధ్యాంతం ఎంతో ఉత్సాహభరితంగా ఈదమ్మ తల్లికి బోనాల సమర్పించారు .వడ్డెర సంఘం అధ్యక్షులు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి అయిన మల్లు ఆదేశాల మేరకు తమ కుల బాంధవులందరూ కూడా కలిసి పని చేయడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ నియోజకవర్గం వడ్డెర సంఘం అధ్యక్షులు ఇరగ దిండ్లకృష్ణ హాజరై మాట్లాడుతూ నేరేడుగో మ్మ ప్రజలను పాడి పంటలతో పాటు ఆయురారోగ్యాలను ఇచ్చి కాపాడాలని ప్రతి సంవత్సరం ఈదమ్మ తల్లికి బోనాలను సమర్పిస్తామని తెలిపారు. నేరేడు గోమ్ము మండల అధ్యక్షుడు వరికుప్పల రాములు మాట్లాడుతూ కులదైవమైనటువంటి ఈదమ్మ తల్లిని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని



విజయవంతం చేయడానికి విచ్చేసినటువంటి ప్రతి ఒక్కరికి ఇరగదిండ్ల వెంకటేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. యువజన సంఘం అధ్యక్షులు ఇరగ దిండ్ల బాలరాజు మాట్లాడుతూ వడ్డెర ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. మహిళలు బోనాలతో విచ్చేయగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్తులు బోనాల సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు ఇరగ దిండ్ల కృష్ణ, వరికుప్పల రాములు, ఇరగదీనుల వెంకటేష్ ,ఇరగ దిండ్ల బాలరాజు, వరికుప్పల వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

**మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 7**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండల కేంద్రం మద్దిరాలలో బిఆర్ఎస్ పార్టీ నిరసన చేయడం జరిగింది మండల కేంద్రం మద్దిరాలలో శుక్రవారం బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు నిరసన చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్ ఏ రజాక్ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 24 గంటల ఉచిత కరెంటు మహిళలకు ఆర్థిక సహాయం పెన్షన్లు పెంపు రైతు రుణమాఫీ రైతు భరోసా యువతకు ఉద్యోగాలు తదితర హామీలను వెంటనే నెరవేర్చాలని అలాగే గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో పల్లెల్లో అభివృద్ధి పనులు నిలిచిపోయి గ్రామాలు విధ్వంసానికి గురవుతున్నాయని గ్రామాల అభివృద్ధికి తక్షణమే నిధులు విడుదల చేసి ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు వడ్డానం మధుసూదన్ గ్రామ సర్పంచ్ రాంపాక నాగరాజు మాజీ ఉపసర్పంచ్ మల్యాల నరసయ్య వార్డు మెంబర్ మల్యాల రామ్మూర్తి సాధు నిర్మల రఘు భూతం రమ లింగయ్య సీనియర్ నాయకులు వడ్డానం సత్యనారాయణ చామకూరి సోమయ్య చామకూరి బిక్షం భాష బోయిన సోమయ్య (దీూ) ముదిరాజ్ కొలగాని వెంకన్న శేరి దామోదర్ రెడ్డి శేరి వీరారెడ్డి సాలు భాస్కర్ రెడ్డి పాక వీరయ్య వెంకన్న వల్లపు నరేష్ యాదవ్ శ్రీను అంకటి కుమారస్వామి అచ్చ శరత్ బాబు మట్టి పెల్లి శ్రీను భాష బోయిన నాగయ్య మల్యాల వెంకట నర్సు



ఉప్పలయ్య చామకూరి యాకయ్య పాక సందీప్ రాంపాక సుధాకర్ రవీందర్ పరమేష్ ఆగయ్య బంధుకోల విజయ్ ఉయ్యాల చంటి పోతరాజు లింగయ్య అవిలయ్య అధిక సంఖ్యలో కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

# పడమటిపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**ఉపాధ్యాయులను సన్మానించిన సర్పంచ్**

**పాఠశాల, విద్యార్థుల ఉన్నతికి కృషి చేసిన ఉపాధ్యాయులు**

**దేవరకొండ నీలగిరి వార్త**

ఉపాధ్యాయులు ఉత్తమ పౌరులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తారని పడమటపల్లి సర్పంచ్ పల్ల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పడమటిపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పాఠశాల హెచ్ఎం చిన్నానాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సరస్వతీ దేవికి జ్యోతి ప్రజ్వలన చేయగా ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు మనం మనబడి ఫౌండేషన్ ట్రెజరర్ నల్ల మాద నారాయణరెడ్డి పల్ల వెంకట్ రెడ్డి, ఎం నారాయణ సింగ్ లను ప్రధానోపాధ్యాయులు సర్పంచ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పల్ల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గురువును మించిన దైవం లేదని గురు బ్రహ్మ గురు విష్ణు గురు సాక్షా పరబ్రహ్మ అన్నారని అందుకే గురువును ఎప్పుడూ మర్చిపోలేదని గురు బోధనలో విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు. తాను నేడు ఒక ప్రజా ప్రతినిధిగా కొనసాగడానికి సైతం తమ పాఠశాల ఉపాధ్యాయులేనని తెలిపారు . ప్రజల మన్ననలు పొందడానికి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడానికి పాఠశాల తరగతిగది నాకు ఎంతో నేర్పిందని తెలిపారు నేటి సమాజంలోని మార్పు కోసం విద్యార్థులను



సంస్కరించేటువంటి పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని తెలిపారు దేశ ప్రధాని అయిన గురువు బోధనలోనే ఉన్నత స్థానాలను అధిరోహిస్తారని తెలిపారు తమ పాఠశాలలో అత్యుత్తమ బోధన చేసినటువంటి నారాయణరెడ్డి పాఠశాలలను అత్యధికమైన విద్యార్థులతో తీర్చిదిద్దిన పల్ల వెంకటరెడ్డి, తన సొంత ఆర్థిక సహాయంతో విద్యార్థులకు అండగా నిలబడిన ఎం. నారాయణ సింగ్ ,ఈ పాఠశాల ఉన్నంతవరకు విద్యార్థులు గ్రామ ప్రజలు మర్చిపోరని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం లో విద్యార్థులు ప్రధానోపాధ్యాయులతో సహా ఉపాధ్యాయులను పువ్వులను అందించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మనం మనబడి ఫౌండేషన్ అధ్యక్షులు వెంకట్ నరసింహ మసన శివ తదితరులు పాల్గొన్నారు.

# పీఏ పల్లి మండలం ఏ కే బి ఆర్ సమీపంలో పులి సమాచారం!

**అధికారికంగా ధ్రువీకరించని ఫారెస్ట్ అధికారులు!**

**భయాందోళనలు పడాల్సిన అవసరం లేదంటున్న ఫారెస్ట్ అధికారులు**

**రైతులు గొర్రెల మేకల కాపరులు అప్రమత్తంగా ఉండాలంటున్నా ఫారెస్ట్ అధికారులు**

**పీఏ పల్లి దేవరకొండ నీలగిరి వార్త**

పీఏ పల్లి మండలంలోని ఏకేబిఆర్ సమీపంలో పులి సంచరిస్తున్నట్లుగా గుర్తించడంతో సమీప గ్రామాల్లోని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఒకసారి గా పులి సంచారాన్ని గుర్తించిన విషయం సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. దీంతో ఆయా ప్రాంతాలలోని రైతులు రైతు కూలీలు పొలాల పనులు ముగించుకొని ఇంటికి వచ్చే సమయంలో ఇలాంటి భయాందోళనకరమైనటువంటి వార్త వినడంతో రేపటినుండి పశువుల కాపరులు మేకల కాపరులు వాటిని మేపేందుకు ఆందోళనలో గురవుతున్నారు. గతంలో ఇలాంటి పులి సంచారం ఎప్పుడూ చూడలేదని ఒక్కసారిగా పులి సంచరిస్తుందన్న విషయం తెలవడంతో సంబంధిత ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. పులి ఎక్కడి నుంచి వచ్చింది దానిని గుర్తించడం కోసం ఫారెస్ట్ అధికారుల సైతం అప్రమత్తమైనట్లుగా సమాచారం.

**ఫారెస్ట్ అధికారులకు సైతం సవాలుగా మారింది**

అటవీ ప్రాంతం కావడంతో కొన్ని సందర్భాలలో పులులు అడవిని వదిలి గ్రామాల వైపు ఆకలి కోసం సంచరిస్తుంటాయని అనుమానాలు వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.
ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అంటున్న ఫారెస్ట్ అధికారులుపులి సంచరించినట్లుగా తమకు అధికారికంగా ధ్రువీకరణ కానప్పటికీ సామాజిక



మాధ్యమాలలో పులి సంచరించినట్టుగా వస్తున్నటువంటి వార్తలను పరిశీలిస్తున్నట్లు ఫారెస్ట్ అధికారులు తెలుపుతున్నారు. అటవీ ప్రాంతానికి వెళ్లేటువంటి రైతులు మేకల గొర్రెల కాపరులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఏది ఏమైనా పులి సంచరించినట్టు విషయాన్ని సామాన్య విషయంగా తీసుకోవద్దని గ్రామస్తులు అంటున్నారు ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయాందోళనలో గ్రామస్తులు ఉన్నట్లుగా సమాచారం

# పడమటిపల్లిలో ఉచిత కంటి పొరా చికిత్స శిబిరం

**దేవరకొండ నీలగిరి వార్త**

పడమటిపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు పల్లచంద్రారెడ్డి బాలమ్మల తోపాటు కీర్తిశేషులు పల్లఊర్మిళ గార్ల జ్ఞాపకార్థం నరసింహారెడ్డి మెమోరియల్ సొసైటీ పడమటిపల్లి వారి ఆధ్వర్యంలో సోమవారం నుండి శనివారం వరకు ఉచిత ఉచిత కంటి పొర చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు పడమటపల్లి సర్పంచ్ పల్ల శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకర్ నేత్రాలయ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో పల్ల నర్సిరెడ్డి మెమోరియల్ ఫ్రీ హాస్పిటల్ మెయిన్ రోడ్డు పడమటిపల్లి వద్ద నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంటి శుక్లాం గలవారికి శిబిరం నందే ఆపరేషన్ చేయబడును కంటి ఆపరేషన్ జరుగు తేదీలు 10 -9 2026 నుండి 14- 9- 26 వరకు అని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు కంటి సమస్యలు ఉన్నవారు ఉచిత కంటి పొర చికిత్స శిబిరానికి హాజరై ఉచితంగా చికిత్స పొందగలరని తెలిపారు.

# అమ్మవారికి బోనాల జాతర

## ముత్యాలమ్మ, పెద్దమ్మకు భక్తుల ప్రత్యేక పూజలు

**గట్టుప్పల్, సెప్టెంబరు 6:**

గట్టుప్పల్ మండలంలోని తెరటుపల్లి, కమ్మగూడెం, శేరిగూడెం గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగ జోరుగా జరిగింది. ఆడపడుచులు బోనాలను పూలు, పసుపు, కుంకుమతో ముస్తాబు చేసి నెత్తిన పెట్టుకొని ఊరంతా ఊరేగింపుగా ఆలయాలకు వెళ్లారు. ముత్యాలమ్మ, పెద్దమ్మతో పాటు గ్రామదేవతలకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.వానలు బాగా పడి పంటలు పండాలని, ఊరంతా చల్లగా ఉండాలని అమ్మవార్లను మొక్కుకున్నారు. మొక్కులు ఉన్న భక్తులు కొబ్బరికాయలు కొట్టి నైవేద్యాలు సమర్పించారు. తెరటుపల్లిలో పద్మశాలి కులస్తులు తమ కులదైవమైన మద్దెలమ్మ అమ్మవారికి ప్రత్యేక బోనాలు సమర్పించారు.బోనాల పండుగతో మూడు గ్రామాల్లో సందడి నెలకొంది. మహిళలు భక్తిగీతాలు పాడుతూ అమ్మవారి నామస్మరణ చేయడంతో ఆలయ పరిసరాలు భక్తి భావంతో నిండిపోయాయి. కార్యక్రమంలో సర్పంచులు సింగం వెంకటేశం, పంకర్ల ప్రభాకర్, మెరుగు సాలమ్మ, ఆలయ కమిటీ చైర్మన్ పంకర్ల యాదయ్య, ఉప సర్పంచ్ ముడిగే అరుణ మురళి, మద్ది మహేష్, పంకర్ల రమేష్, పంకర్ల గోవిందరాజు, యాదయ్య, వెంకటేష్, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ, కుల పెద్దలు పాల్గొన్నారు.





# చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

**ఉద్యోగుల హక్కుల సాధనకు చలో హైదరాబాద్..**

**టీఎన్జీవోస్ భవన్‌లో చలో హైదరాబాద్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 06**

మునగాల:సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఉద్యోగుల హక్కుల సాధన సభను పురస్కరించుకుని కోదాడలోని టీఎన్జీవోస్ భవనంలో చలో హైదరాబాద్ వాల్ పోస్టర్‌ను టీ జి ఈ జేఏసీ చైర్మన్ దున్న శ్యామ్, సెక్రటరీ జనరల్ భూపాల్ రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మరియు పెన్షనర్లు అందరూ ఐక్యంగా తరలివచ్చి హైదరాబాద్‌లో జరిగే హక్కుల సాధన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నికైన కోదాడ యూనిట్ టీఎన్జీవోస్ కార్యవర్గ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు కోదాడ యూనిట్ నేతలు తమ వంతు కృషి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మాది పడగ సైదులు, బాలు, రాంబాబు, అశోక్ కుమార్ గారు, టీఎన్జీవో కోదాడ ప్రెసిడెంట్ గడ్డం చిరంజీవి, జనరల్ సెక్రటరీ పొలంపల్లి వెంకట నగేష్, ట్రెజరరీ మట్టపల్లి మహేష్, చిత్తలూరి పద్మ, గంటే పొంగు విక్రమ్, పులి శ్రీనివాస్, ఉమా శ్రీ సాయిరాం రెడ్డి, పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి పనులను పరిశీలించిన రాష్ట్ర నీటిపారుదలశాఖమంత్రి ఉత్తమ్

**నిర్మాణపనుల నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి అధికారులను ఆదేశించిన మంత్రి ఉత్తమ్**

**మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 06**

మునగాల మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఆకుపాముల గ్రామంలో రూ.10 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఎన్‌పీసీ భవన నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి, సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లతో పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కృష్ణానగర్ సమీపంలో రూ.28 కోట్లతో చేపడుతున్న ఆర్-9 ఎత్తిపోతల పథకం పైప్‌లైన్ విస్తరణ పనులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, రైతులకు సాగునీరు అందించే విషయంలో ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించారు. పనులను వేగవంతం చేసి రైతులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమాల్లో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఎస్పీ నర్సింహా, సీఈ నాగభూషణం, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రెండు బైక్‌లు ఢీ.. ఒకరు మృతి

**మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 06**

మునగాల:మండలపరిధిలోని నారాయణగూడెం గ్రామానికి వెళ్లే రహదారిపై ఆదివారం సాయంత్రం 7 గంటల సమయంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందగా, మరో ముగ్గురికి గాయాలైనట్లు సమాచారం.
ఈప్రమాదంలో నేలమర్రి గ్రామానికి చెందిన జడిగిల మంగయ్య (42) అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. మంగయ్యతో పాటు బైక్‌పై వెనుక కూర్చున్న లిగంగరబోయిన వెంకన్న (38)లికు తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తులకు కూడా గాయాలైనట్లు సమాచారం.సమాచారం అందుకున్న మునగాల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మునగాల ఎస్ఐ సంజీవరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.



# దామెరలో ఘనంగా పెద్దమ్మ, ముత్యాలమ్మ బోనాల పండుగ

**అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించిన గ్రామస్తులు**

**నాంపల్లి నీలగిరి వార్త సెప్టెంబర్ 06:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను దామెర గ్రామంలో పెద్దమ్మ, ముత్యాలమ్మ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పురవీధులు అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి.గ్రామంలో ఉదయం నుంచే పండుగ వాతావరణం సంతరించుకుంది. మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో కొత్త కుండలలో నైవేద్యం (బోనం) తయారు చేసి, వాటిని పసుపు-కుంకుమ, వేపాకులతో అందంగా అలంకరించారు. అనంతరం ఆ బోనాలను తమ తలపై పెట్టుకుని మంగళవాయిద్యాల నడుమ పెద్దమ్మ, ముత్యాలమ్మాలయాల వైపు ఘనంగా ఊరేగింపుగా వెళ్లారు.డప్పు డీజే చప్పుళ్ల,నడుమ సాగిన ఈ ఊరేగింపు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. గ్రామ ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఏకమై పెద్దమ్మ, ముత్యాలమ్మ అమ్మవార్లకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవార్లను వేడుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జిల్లా శోభ సహదేవ్ ఉప సర్పంచ్ కాటబోయిన శంకర్ ఉగ్గపల్లి సత్తయ్య స్వామి, గిరి బచనబోయిన బిక్షం లింగయ్య యాదయ్య



ఎల్లయ్య, కడారి సైదయ్య పెద్దులు వెంకటయ్యా మండల పెద్దులు యాదవ్, డి. నర్సింహ పోషం నర్సింహ నక్క శ్రీను దాసరి లక్ష్మణ్ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణవైద్యులసంఘం మునగాల మండల అధ్యక్షుడిగా పులి రాంబాబు ఏకగ్రీవ ఎన్నిక

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 06**

మునగాల:మండలకేంద్రంలోని ది,మునగాల పబ్లిక్ స్కూల్ ఆవరణంలో ఆదివారం తెలంగాణ ఆర్.ఎం.పి/ పి.ఎం.పి గ్రామీణ వైద్యుల సంక్షేమం సంఘం నూతన మండలకమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, మండల అధ్యక్షుడుగా పులి రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా యార్లగడ్డ బిక్షం, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి మురళి, గౌరవ అధ్యక్షులుగా వెలది వెంకటప్ప చారి,ల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా అధ్యక్షులు పులి రాంబాబు మాట్లాడుతూ, పరిమితి మించి వైద్యం చేయకూడదని, రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని అన్నారు, రాబోయే సీజన్ వ్యాధులను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఆర్ఎంపీలకు సూచించారు, అర్ధాంతరంగా ఆగిపోయిన పారామెడికల్ ట్రైనింగ్ క్లాసులు మొదలుపెట్టి సర్టిఫికెట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు, రాబోయే అసెంబ్లీ సమావేశంలో పారామెడికల్ ట్రైనింగ్ క్లాసులు ఆర్ఎంపీలకు సర్టిఫికెట్లు అసెంబ్లీలో చర్చించి తీర్మానం చేసి యాక్టు తీసుకొని రావాలని ప్రభుత్వాన్ని కోరారు, ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అనంతరపు బ్రహ్మం, జిల్లా అధ్యక్షులు పి. లక్ష్మీనరసయ్య, సహాధ్యక్షులు రెహమతుల్లా, వర్కింగ్ ప్రెసిడెంట్ బి. డాంగే, ప్రధాన కార్యదర్శి పి.రాజేందర్, కోశాధికారి లక్ష్మణ్



గౌడ్, ఉపాధ్యక్షులు సరికొండ నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి లేళ్ల. లింగయ్య, వివిధ మండల అధ్యక్షులు కార్యదర్శులు ఆర్ఎంపీలు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం చేయడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. నవాబుపేట్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామ వెంకటరెడ్డి

**గ్రామంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యంగా. గ్రామ సర్పంచ్ శివ లీల లక్ష్మణ్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

నవాబ్ పేట మండలం యావపూర్ గ్రామంలో ఆదివారం . మాల రమణ. కుమార్ ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం పూర్తి కావడంతో గృహప్రవేశ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిపల్లి వెంకటయ్య. సామ వెంకట్ రెడ్డి హాజరై ప్రారంభించారు
ఈ సందర్భంగా నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు పతకం లో బాగంగా ఇల్లు నిర్మాణం పూర్తికావడం లబ్దిదారులు నూతన గృహప్రవేశం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో వేగంగా ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయడం లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారని ప్రతి గ్రామంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఒక వరం అని తమ సొంత ఇంటి కల నెరవేర్చుకునే అదృష్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు కల్పించడంలో ఎంతో తోడ్పడుతున్న తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపురం ప్రసాద్ , సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు,పులుమామిడి గ్రామ సర్పంచ్. దాన నర్సిములు నరసింహులు,తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ అంతగిరి పల్లి ప్రభాకర్, ఉప సర్పంచ్ . లక్ష్మీ ప్రవీణ్,వార్డు మెంబర్లు., మరియా, సంజీవ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అశోక్, మల్లయ్య, రామచంద్రయ్య, రాములు, నర్సింలు, రవి, బాబు, పాండు,గ్రామ పెద్దలు యువకులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు....







# తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధికి నడుచుకొని బస్తీ దావఖానాలు హాస్టల్లు

**5 వ రోజు. నిరసన భాగంగా మండలంలోని బస్తి దావకానను ఎస్సీ బీసీ హాస్టల్లను వెళ్లి సమస్యలను తెలుసుకున్న**

**నవాబుపేట్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలంగాణ రాష్ట్రం లో బిఆర్ఎస్ పార్టీచేపడుతున్న నిరసన ర్యాలీలు నిరాహార దీక్షలో భాగంగా ఆదివారం నాడు మండలంలోని ప్రభుత్వ బస్తి దావఖానలో ఉన్న సమస్యలను తెలుసుకోవడం జరిగింది . దావఖానలోని దారుణంగా సమస్యలు ఉన్నాయని తెలిపారు ఆస్పత్రి ఆవరణంలో పిచ్చి మొక్కలు గడ్డి లాంటి ఎన్నో సమస్యలతో దావకాన దర్శనమిస్తుందని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలనలో భాగంగా నగరాలు చీకట్లోకి పల్లెలు చెత్తకుప్పల్లోకి వెళ్లారని ఆరోపిస్తూ భారత రాష్ట్ర సమితి నేడు నగరం నుండి పల్లెల వరకు నిరసన జవాలను నడిపించడం జరిగింది బి ఆర్ ఎస్ పార్టీ లో పోరాటం ఐదవ రోజు నాడు పోరాటం చేయడం జరిగిందని అదేవిధంగా నగరంలో ఆటోల ర్యాలీ నిర్వహించారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో తాగునీరు సరిగ్గా రావడం లేదు అదే విధంగా బెడ్లు బాత్రూంలో వంటివి చాలా దారుణంగా ఉన్నాయని తెలిపారు అక్కడనుండి బీసీ హాస్టల్ సందర్శించి తర్వాత ఎస్సీ హాస్టల్ కు వెళ్లి పిల్లలకు వండిన వంటకాలను పరిశీలించి కుళ్లిపోయిన వంకాయలు మురిగిపోయిన టమాటలతో పిల్లలకు వంటలు చేసి పెడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు. పిల్లలకు అనారోగ్యాల పాలై ప్రాణాలు కోల్పోతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి లేకుండా హాస్టల్ లో ఉన్న విద్యార్థులు పిట్టల్లాగా రాలిపోతున్న పట్టించుకోవడంలేదని బి ఆర్ ఎస్ నాయకులు తెలిపారు రాష్ట్రంలో ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలను అందించకుండా కాలయాపన చేస్తుందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో. నవాబుపేట్ మండల టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్. పురుషోత్తం చారి, శాంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి పోలీస్ మహేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు ముకుంద రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు





మల్లేశం, పత్తేపురం మానిక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, విద్యార్థి విభాగ అధ్యక్షులు ఇబ్రహీం, సోషల్ మీడియా అధ్యక్షులు తలారి శేఖర్, సోషల్ మీడియా కన్వీనర్ కుమార్, లింగం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కేసీఆర్ రాజీనామా చేయాల్సిందే..!

**మహాధర్నాలో డీసీసీ అధ్యక్షులు జాదవ్ ధారాసింగ్ నాయక్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు టీపీసీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ మహాధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు జాదవ్ ధారాసింగ్ నాయక్ మాట్లాడుతూ, వెయ్యి రోజులుగా ఎమ్మెల్యేగా జీతభత్యాలు పొందుతూ ప్రతిపక్ష నాయకుడిగా తన బాధ్యతలను నిర్వర్తించకుండా, అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకుండా ఉన్న కేసీఆర్ వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రజలందరూ హర్షిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ విజయాలను ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు, ముఖ్యంగా కేటీఆర్, హరీశ్ రావు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మబోరని అన్నారు.ఈ మహాధర్నాలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు హనుమంతు రావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, అజారుద్దీన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఎంపీలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ భీమ్ భరత్, పెంట రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నవాబుపేట్ మండల అధ్యక్షులు. సామా వెంకట్ రెడ్డి, సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కొండల యాదవ్, సర్పంచులు.నరసింహారెడ్డి, అంతగిరిపల్లి ప్రభాకర్, దాన నర్సింలు, నాయకులు లక్ష్మణ్,పెద్ద ఎత్తున






మహాధర్నాలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు.

# డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ను కలసిన ప్రారంభం కానున్న సుప్రజా హాస్పిటల్స్ మేనేజ్మెంట్..

**మియాపూర్ నీలగిరి వార్త ..**

మియాపూర్ లొ త్వరలో ప్రారంభం కానున్న సుప్రజ హాస్పిటల్స్ మేనేజ్మెంట్ వారు మియాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు , ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ని వారి కార్యాలయం లో మర్యాద పూర్వకం గా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సుప్రజ హాస్పిటల్స్ వారు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ కి నూతనం గా ఏర్పాటు చేస్తున్నటువంటి హాస్పిటల్ కి సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మియాపూర్ రానున్న రోజుల్లొ హెల్త్ హబ్ గా తయారు అవుతుంది అని తెలిపారు. అలాగే హాస్పిటల్ యాజమాన్యానికి వారికి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో ఈ ఆసుపత్రి ప్రారంభించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మంచి పేరు ప్రఖ్యాతులు సాధించాలని ఆకాంక్షించారు. మా ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని, రానున్న రోజుల్లో సుప్రజ హాస్పిటల్స్ వారి తో కలసి వైద్య సేవలను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన తెలిపారు.



# వాసవి క్లబ్ వారోత్సవాల్లో జర్నలిస్టులకు ఘన సన్మానం

**నీలగిరి వార్త**

షాద్‌నగర్: ప్రపంచ జర్నలిస్టు డే సందర్భంగా వాసవి క్లబ్ షాద్‌నగర్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఘన సన్మానం నిర్వహించారు. వాసవి క్లబ్ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త, జర్నలిస్టు, తెలంగాణ ఆర్యవైశ్య యువజన సంఘం కార్యదర్శి నీల రవీందర్‌ను వాసవి క్లబ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. వాసవి క్లబ్ వ్యవస్థాపకులు స్వర్గీయ కేసీ గుప్తా జయంతి వారోత్సవాలు భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది సమాజంలో జరుగుతున్న విషయాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా వాసవి క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు సమాజ అభివృద్ధికి జర్నలిస్టులు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ షాద్‌నగర్ అధ్యక్షులు గుంత సత్యనారాయణ, వాసవి క్లబ్ ప్రతినిధులు వాడకట్టు విజయ్ కుమార్,గుడిపల్లి వెంకటరమణ, పెండ్యాల జగదీశ్వర్, పెనుగొండ అశోక్, గడ్డం ఆంజనేయులు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



# వాసవి క్లబ్ వారోత్సవాల సందర్భంగా మయూరి నగర్ లో విలేజ్ గేమ్స్ నిర్వహణ..

**మియాపూర్ నీలగిరి వార్త ..**

వాసవి క్లబ్ వారోత్సవాల సందర్భంగా మయూరి నగర్ క్లబ్ సేవా కార్యక్రమాలతో పాటు విలేజ్ గేమ్స్ క్లబ్ సభ్యులందరికీ గత వారం రోజులుగా పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో విజేతలుగా గెలిచన అందరికీ మయూరి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ లో శనివారం సెప్టెంబర్ 5 సాయంత్రం ప్రశంసా పత్రాలతో పాటు మెడల్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ పచ్చిపులుసు దుర్గా శ్రీనివాస్ రావు, రీజనల్ చైర్మన్ బంగారు తిరపన్న , క్లబ్ అధ్యక్షులు వెలిచల సదానందం , క్లబ్ ప్రధాన కార్యదర్శి కె.వీ.వీ.యన్.యస్. రామ మూర్తి , క్లబ్ కోశాధికారి అడ్డేపల్లి బ్రహ్మ ప్రకాష్, విలేజ్ గేమ్స్ ఇన్చార్జ్ వంశీ కృష్ణ పోశెట్టి పాల్గొన్నారు. వారోత్సవాల లో భాగంగా పాత్రికేయ మిత్రులు బండి రామకృష్ణ జర్నలిస్ట్ ని మరియు శివ శ్రావణ బాబు, ఫ్రీ లాన్స్ జర్నలిస్ట్ లకి సన్మానం చేయడం జరిగింది.గ్రామీణ ఆటల పోటీలు పెట్టడం జరిగింది. శటిల్, బొంగరాల ఆట, స్కిప్పింగ్, పతంగీలు ఎగరేయటం, చదరంగం, క్యారమ్స్, స్లోవాక్ పోటీలు నిర్వహించినారు.






# మొన్న జై భవాని హోటల్లో పురుగులు నిన్న డైమండ్ ఫుడ్ కోర్ట్‌లో అన్నంలో ఎలుకల మలం..!

## హోటళ్లలో ఆహార భద్రతపై అధికారుల పర్యవేక్షణ ఏదీ?

## మమ్మల్ని ఎవరు ఏమి చేస్తారులే అన్నట్లు వ్యవహరిస్తున్న హోటల్ యజమానులు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబు పెట్**

నవాబుపేట్ మండల కేంద్రంలోని కొన్ని హోటళ్ల నిర్వాహకులు ఆహార భద్రతా నిబంధనలను పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆదివారం మండల కేంద్రంలోని డైమండ్ ఫుడ్ కోర్ట్‌లో అన్నంలో ఎలుకల మలం ఉన్నట్లు వినియోగదారులు గుర్తించి ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ విషయంపై హోటల్ నిర్వాహకులను ప్రశ్నించగా నిర్లక్ష్యంగా సమాధానాలు ఇచ్చారని వినియోగ దారులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా, గతంలో కూడా నవాబుపేట్ మండల కేంద్రంలోని జై భవాని హోటల్‌లో అన్నంలో పురుగులు కనిపించిన ఘటన వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఆ సమయంలోనూ నిర్వాహకులు పొరపాటు జరిగిందంటూ సమాధానం చెప్పినట్లు



స్థానికులు పేర్కొంటున్నారు. హోటళ్లలో అపరిశుభ్రత, నాణ్యత లేని ఆహారం అందిస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నప్పటికీ సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇప్పటివరకు హోటళ్లపై పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించక పోవడంపై మండల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కలుషితమైన లేదా అపరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం వల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నవాబుపేట్ మండల కేంద్రంలోని హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ఆహార నాణ్యతను





పరిశీలించాలని, నిబంధనలు ఉల్లంఘించిన హోటళ్లపై చట్టపరమైన



చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పల్లెల విధ్వంసం.. తాగునీటి సమస్యలపై నిరసన





**తాండూరు, సెప్టెంబర్ 6 :**

పల్లెల విధ్వంసం, తాగునీటి సమస్యలు, పడకేసిన పారిశుధ్యంపై నిరసన కార్యక్రమంలో భాగంగా తాండూరు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఆదివారం తాండూరు పట్టణంలోని బనసన్న కట్ట వద్ద కౌన్సిలర్లు, మహిళలతో కలిసి చీపుర్లు చేతబట్టి రోడ్లను శుభ్రం చేశారు. అదేవిధంగా భద్రేశ్వర చౌక్‌లో కాలి బిందెలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. తాగునీటి కోసం ప్రజలు పడుతున్న ఇబ్బందులను నిరసిస్తూ ఖాళీ బిందెలతో ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. పట్టణంలో పారిశుధ్యం, తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల సమస్యలపై అట్టేపల్లి రామప్రభు పర్యటన.

**మియాపూర్ నీలగిరి వార్త..**

టి ఎన్ నగర్, ఎఫ్ సి ఐ, విడియా కాలనీల్లో అట్టేపల్లి రామప్రభు పర్యటించి స్థానిక ప్రజలను కలుసుకుని వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ప్రధానంగా డ్రైనేజీ సమస్యలు, అధ్వానంగా మారిన రోడ్లు, వీధి దీపాల కొరత తదితర సమస్యలను రామప్రభు దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తగిన స్థాయిలో పరిష్కారం కాలేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను విన్న అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ ప్రజలకు అండగా నేను ఉన్నాను. రోజువారీ రాకపోకలకు ఇబ్బంది కలగకుండా రోడ్లపై అవసరమైన తాత్కాలిక మరమ్మతులు, లెవలింగ్ వంటి పనులను నా స్వంత ఖర్చులతో వెంటనే చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాను. వీధి దీపాల సమస్యను కూడా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చూస్తాను. డ్రైనేజీ, శాశ్వత రోడ్ల నిర్మాణం వంటి ప్రభుత్వ పరిధిలోని పనులను సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని, త్వరితగతిన పరిష్కారం అయ్యేలా నా వంతు కృషి చేస్తాను. ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురండి" అని హామీ ఇచ్చారు. కాలనీల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే సమస్యలపై కేవలం హామీలు ఇవ్వడం కాకుండా, నా పరిధిలో ఉన్న పనులను వెంటనే చేపట్టి, మిగతా సమస్యలను అధికారుల సమన్వయంతో పరిష్కరించడమే తన లక్ష్యమని రామప్రభు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టి ఎన్



నగర్, ఎఫ్ సీ ఐ, విడియా కాలనీ వాసులు జయ ం ం శ ం క ర్ , చ ం ద్ర వ ు ౌ ళి , గంగాధర్,చిన్న,నర్సింహ్లు,బాలరాజు,శ్రీను, మహేందర్,ప్రవీణ్,మహేష్,కళ్యాణ్,సత్యన ాయి,హనుమంతు,బబ్లు,చరణ్,కార్తీక్,సాయి ం,ప్రభాకర్,అశోక్,రంగ,రాజు,సునీల్,నీరజ్ ,విశాల్,జగదీష్, సచిన్, విష్ణు, లడ్డూ, ఉదయ్ ఎ ఆర్ పి టీమ్ సభ్యులు దయాకర్, సోమేశ్వర్, హరినాథ్, శ్రీనివాస్, రమేష్, రాజు, వినీత్, ప్రశాంత్, అజయ్, పాండు లు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ మోస పూరిత హామీల పై నిరసన కార్యక్రమం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో ఆదివారం రోజు న కాంగ్రెస్ వి ఆరు గ్యారంటీలు కాదు.. కాంగ్రెస్ వి ఆరు మోసపూరిత హామీలు అనే నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. ఈ సందర్భంగా బాకీ కార్డులు, ప్లే కార్డులు ప్రదర్శిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, వాటిని ఎప్పటిలోగా అమలు చేస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక భృతి, కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ పథకాలలో తులం బంగారం, విద్యార్థినులకు స్కూటర్లు, గృహజ్యోతి పథకం, అర్హులైన పేదలకు సొంత ఇళ్లు వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో




ప్రజలకు ఇచ్చిందని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలునెరవేరకపోవడంతో మహిళలు, విద్యార్థులు, పేద కుటుంబాలు తీవ్ర నిరాశకు గురవుతున్నారనిఅన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుంది. ప్రజల తరఫున మా పోరాటం నిరంతరంకొనసాగుతుంది అని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు స్పష్టం చేశారు. ఈకార్యక్రమం లో



తాజా మాజీ కార్పొరేటర్లు హఫీజ్పేట్ డివిజన్ బి ఆర్ ఎస్ నాయకులు నిమ్మల రామకృష్ణ గౌడ్ వాలా హరీష్ రావు, మల్లారెడ్డి, సంగారెడ్డి, శేఖర్ గౌడ్, ఎండి జమీర్ జనార్ధన్ గౌడ్ , బాబు మోహన్ మల్లేష్, సాబీర్ మేహారాజ్, రాజ్, రమేష్ నాయకులు,ఉద్యమకారులు,మహిళలు, యువకులు ముఖ్యంగా ఆల్విన్ కాలనీ బి ఆర్ ఎస్ నాయకులు వెంకట్ యాదవ్,కిషన్ రావ్, రవీందర్ రెడ్డి, నాగభూషణం సుదర్శన్, రాజు,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# 1000 రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమిటి?





**- హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారు**

**- ?మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి**

**తాండూరు, సెప్టెంబర్ 6 :**

1000 రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమిటి? హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఆరోపించారు. తాండూరు రోడ్ల దుస్థితి వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల విఫల పాలన పై యాలాల మండలం లక్ష్మి నారాయణపూర్ లో జరిగిన నిరసన కార్యక్రమంలో పైలట్ రోహిత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తాండూరు పట్టణం, నియోజకవర్గంలోని పల్లెల్లో ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి అన్నారు. 1000 రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేశారని ఆయన విమర్శించారు. తాండూరుకు రావాల్సిన నిధులను కొడంగల్‌కు మళ్లిస్తున్నారని, తాండూరుకు దక్కాల్సిన అభివృద్ధి, ప్రభుత్వ సౌకర్యాలను కూడా కొడంగల్‌కు తరలిస్తున్నారని ఆరోపించారు. ముందుగా తాండూరుకు నీరు అందించిన తర్వాతే కొడంగల్‌కు తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. తాండూరు ఆస్పత్రిని కొడంగల్‌కు ధారాదత్తం చేశారని, ఆర్టీవో కార్యాలయాన్ని కూడా కొడంగల్‌కు మార్చారని అన్నారు. పల్లెల్లో పారిశుధ్యం సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కనీసం చెత్తను తొలగించే పరిస్థితి కూడా లేకుండా పోయిందని విమర్శించారు. గ్రామాల్లో వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు వంటి మౌలిక వసతులు సైతం సరిగా లేవని అన్నారు. తాండూరు పట్టణంలో కూడా రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, రోడ్ల దుస్థితి కారణంగా ప్రజల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పైలట్ రోహిత్ రెడ్డి గారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే స్థానికుడు కాకపోవడంతోనే తాండూరు అభివృద్ధి, ప్రజల సమస్యలపై సరైన శ్రద్ధ చూపడం లేదని ఆయన విమర్శించారు. తాండూరుకు రావాల్సిన నిధులు, సౌకర్యాలు ఇతర ప్రాంతాలకు తరలించకుండా ప్రభుత్వం తాండూరు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో పల్లెలు, పట్టణాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకే ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టామని పైలట్ రోహిత్ రెడ్డి తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించే వరకు బీఆర్ఎస్ ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి: భీమ్ భరత్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర రావు (కేసీఆర్) తన ఎమ్మెల్యే పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన 'మహా ధర్నా' కార్యక్రమానికి చేవెళ్ళ నియోజక వర్గం నుండి భారీగా కాంగ్రెస్ శ్రేణులు భీమ్ భరత్ నాయకత్వంలో వందలాది మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ...ప్రజలు గెలిపించిన ప్రజాప్రతినిధిగా, ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా, ప్రజల సమస్యలపై మాట్లాడకుండా కేసీఆర్ పూర్తి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ రూ. 1.24 కోట్లకు పైగా జీతభత్యాలు తీసుకున్నప్పటికీ, తన బాధ్యతలను నిర్లక్ష్యం చేశారని ఆరోపిస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండకుండా, తన కర్తవ్యాన్ని విస్మరించిన కేసీఆర్‌కు ఎమ్మెల్యేగా కొనసాగే అర్హత లేదని, వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లేందుకు బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని, కానీ కాంగ్రెస్ పిలుపు మేరకు కేసీఆర్ వైఖరికి నిరసనగా చేవెళ్ళ నియోజకవర్గం నుండి ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ మహా ధర్నాను దిగ్విజయం చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ నియోజకవర్గం ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ విభాగాలు,ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

**హమర్ ప్రసాద్ వ్యాఖ్యలపై నవోదయ యువజన సంఘం ఆగ్రహం**

**హమార్ ప్రసాద్ బిడ్డ జాగ్రత్త అంబేద్కర్ గురించి చెడుగా మాట్లాడితే నాలుక చీరేస్తాం**

**నవోదయ యువజన సంఘం. అధ్యక్షులు. బట్ట ఈశ్వర్ ప్రసాద్**

**ఉపాధ్యక్షులు. మొగులు జాల. నర్సింలు**



**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని గ్రామంలో నవోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో విలేకరులతో యువజన సంఘం పెద్దలు మాట్లాడుతూ. హమర్ ప్రసాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. అనుచిత వాక్యాలు చేస్తూ ఆయన గురించి చెడుగా మాట్లాడినందుకు ఆయనను బట్టలు ఊడదీసి కొడతామని అన్నారు. వికారాబాద్ జిల్లా మహనీయుల ఉత్సవాల కమిటీ కార్యదర్శి నవోదయ యువజన సంఘం పెద్దలు . మాజీ అధ్యక్షులు. బర్ల నర్సింలు మాట్లాడుతూ. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటే ఆయన ఒక మనిషి కాదు దేవుడు అని ఆయనను విమర్శించే స్థాయి హమర్ ప్రసాద్ అనే వ్యక్తికి లేదని బిడ్డ అమర్ ప్రసాద్ ఆ దేవుడు గురించి తప్పుగా మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదని పేర్కొన్నారు అదేవిధంగా. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటే ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదు మానవజాతిలో ఆయన ఒక దేవుడని ఆయనను విమర్శించే స్థాయి నీకు ఎక్కడ ఉంది ఆయనతో పోల్చుకుంటే నువ్వు చిన్న చీమతో సమానమని చీమ కూడా కాదని ఆయన ధ్వజమెత్తారు మల్లొకసారి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి చెడుగా మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలు చేసిన బిడ్డ నిన్ను బట్టలు ఊడదీసి నడిరోడ్ల పై ఉరికించి ఉరికించి కొడతామని అన్నారు. ఈరోజు భారతదేశంలో ఇంత స్వేచ్ఛగా జీవిస్తున్నాం అంటే దీనికి కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన తెలిపారు అంబేద్కర్ గురించి మట్కా గురించి

**మాట్లాడుతూ**



పుస్తకాన్ని ప్రవేశపెడతామని అన్నారు బిడ్డ ఆ కార్యక్రమాన్ని జరగకుండా అంబేద్కర్ వాదుల మందిరం అడ్డుకుంటామని అదేవిధంగా నువ్వు అమర్ ప్రసాద్ కాదు హవుళ్ళ ప్రసాద్ అని తెలిపారు. మల్లొకసారి మా దేవుడు గురించి చెడుగా మాట్లాడితే నిన్ను భారతదేశంలోనే లేకుండా చేస్తాం నీ సొంత నిర్ణయంతోని మాట్లాడిన మాటలు కావు అవి నీ వెనకాల ఉండి కుట్రపూరిత రాజకీయాలకు తెరలెత్తిన వారిని కూడా బయటికి లాగి నడిరోడ్ల తొక్కుతాం జాగ్రత్త బిడ్డ ఖబడ్దార్ హమర్ ప్రసాద్ అని నవోదయ యువజన సంఘం పెద్దలు యువకులు కార్యవర్గం ధ్వజమెత్తారు

**నవోదయ యువజన సంఘం పెద్దలు**

కలిగి ఉండాలని ఎలాంటి రాజకీయ సమస్యలకు తావు లేకుండా అందరం కలిసికట్టుగా పనిచేయాలన్నారు. వచ్చే వినాయక ఉత్సవాలను. ఇలాంటి ఘర్షణలకు తావు లేకుండా సమన్వాయంతో కలిసి పని చేయాలన్నారు మన స్వార్థాలు లేకుండా అన్నదమ్ములు లాగా ఉండాలని నవోదయవజన సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి మా పెద్దలకుషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో. ఎంఈఓ గోపాల్, నారాయణ( ప్రేమ్ కుమార్), అనంతయ్య, దేవదాస్. (లక్ష్మణ్),ఆలూరి అనంతయ్య.( చిట్టి), డీలర్ శ్రీనివాస్, మొగులు జాల కృష్ణ, యన్.నర్సింలు, డి. మహేందర్, పి. రవికుమార్, పి.



నవోదయ యువజన సంఘం నూతన అధ్యక్షులుగా ఎంపికైన ఈశ్వర్, నర్సింలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పెద్దలు మాట్లాడుతూ మన సంఘాన్ని పెద్దల సలహాలు మేరకు పనులు చేయాలని. చిన్నులను పెద్దలను అందర్నీ కలుపుకొని పోయే మనస్తత్వం

నర్సింలు, యం. అరుణ్ కుమార్, పి. శ్రీకాంత్, జి. అరుణ్ కుమార్, జి. నరేష్, యం.విరిచ్ కమల్. ప్రసాద్, భాస్కర్, యన్. నర్సింలు, యం. రవి, జి. గణేష్, యస్. అనిల్ కుమార్, డి. శ్రీకర్, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై ఇష్టానుసారంగా నిరాధార ఆరోపణలు చేస్తే సహించం

## నవాబ్ పేట్ మండల అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ మాట్లాడడం జరిగింది నాయకులు.ఎమ్మెల్యేపై ఇష్టానుసారంగా విమర్శలు, నిరాధార ఆరోపణలు చేస్తే ఇకపై సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఆదివారం నవాబ్ పేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు.నవాబ్ పేట్ మండలంలో కొందరు వ్యక్తులు రాజకీయంగా విమర్శలు చేయడానికి హద్దులు ఉంటాయని,ఆ హద్దులు దాటి వ్యక్తిగత ఆరోపణలు చేస్తే తగిన రీతిలో సమాధానం చెప్పాల్సి వస్తుందని స్పష్టం చేశారు.ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో ఎమ్మెల్యే ముందుంటున్నారని పేర్కొన్నారు.గతంలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన వారిమేనని,ఆరోజు మేము కార్యకర్తలుగా నిలబడి పార్టీ బలోపేతానికి కృషి చేశామని పేర్కొన్నారు.పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా పనిచేసిన తమకు రాజకీయ పరిణామాలు కొత్తేమీ కాదని అన్నారు.వ్యక్తిగత విమర్శలకు దిగితే తాము కూడా తగిన రీతిలో సమాధానం చెప్పాల్సి వస్తుందని స్పష్టం చేశారు. పార్టీ ఐక్యత కోసం అందరూ కలిసి పనిచేయాలని, లేకుంటే అంతర్గత విభేదాలు పార్టీకి నష్టమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్,సర్పంచులు శేఖర్, జగన్ రెడ్డి,సీనియర్ నాయకులు మల్లారెడ్డి, నాగిరెడ్డి,రంగారెడ్డి, ప్రభాకర్, జి ప్రకాష్,రఫి, దేవయ్య, మాణిక్యం,యాదవ్ రెడ్డి,,బాలరాజ్,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.





# మార్కొండపాడులో గురుపూజోత్సవంఉపాధ్యాయులకు సన్మానం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

చాగల్లు మండలం మార్కొండపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు పడుతున్న శ్రమ వెలకట్టలేనిదని నాయకులు కొనియాడారు. విద్యార్థులకు జ్ఞానాన్ని పంచుతూ ఉత్తమ భవిష్యత్తును ప్రసాదించే గురువుల సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు తెలుగుదేశం నాయకులు సుంకవల్లి రమేష్, జనసేన పార్టీ మార్కండేయ పాడు గ్రామ అధ్యక్షుడు వెంకట సుబ్రహ్మణ్య శర్మ కండ్రిక హరే కృష్ణ గంగాధర్, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# వాసవి క్లబ్ వారోత్సవాలు.. దాతలు, ఉపాధ్యాయులు, విలేకరులకు సత్కారం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు: కొవ్వూరులో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారోత్సవాల వేడుకలను కొవ్వూరు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొవ్వూరు వాసవి క్లబ్ మరియు వజ్ర వనిత సభ్యులు సంయుక్తంగా సంస్థకు సహకరిస్తున్న దాతలను, విద్యను అందించే ఉపాధ్యాయులను, సమాజహితం కోసం పాటు పడుతున్న విలేకరులను సత్కరించారు.

ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏపీయూడబ్ల్యూజే తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి శ్రీరంగం సత్యప్రసాద్ మాట్లాడుతూ, సేవ చేయడానికి సహాయం పరిమాణం ఎంతన్నది కాదని, చేసే తలంపు మరియు సంకల్పం గొప్పవని కొనియాడారు. సమాజానికి నిస్వార్థ సేవలు అందించాలనే సత్సంకల్పంతో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ముందుకు సాగడం ఎంతో అభినందనీయమని ఆయన ప్రశంసించారు.కొవ్వూరు వాసవి క్లబ్ అధ్యక్షులు పలుకూరి రామారావు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, సమాజానికి మెరుగైన సేవలు అందిస్తూ, చుట్టూ జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయడంలో విలేకరులు పోషిస్తున్న పాత్ర కీలకమైనదని తెలిపారు. వారి సేవలను గుర్తించి ఈ వేదికపై సత్కరించుకోవడం ఎంతో సంతోషదాయకమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొవ్వూరు వాసవి క్లబ్ అధ్యక్షులు పలుకూరి రామారావు, కార్యదర్శి పెరుమాళ్ళ



మణికంఠ, కోశాధికారి కక్కిరాల శ్రీనివాసరావు, వజ్ర వనిత వాసవి క్లబ్ అధ్యక్షురాలు పలుకూరి నాగ హారిక, కార్యదర్శి పెరుమల్ల లక్ష్మీ దుర్గ, కోశాధికారి కక్కిరాల లక్ష్మి అన్నపూర్ణ పాల్గొన్నారు. అలాగే వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఒలివేటి ప్రసాద్, డిస్ట్రిక్ట్ ట్రైనర్ గ్రంధి ప్రవీణ్, కాకి అనిల్ సూర్య, కొవ్వూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గరగ వర ప్రసాద్, కార్యదర్శి తోట అవినాష్, ఉపాధ్యక్షుడు పుప్పాల సురేష్, ఎన్ ప్రసాద్ జి. ఎర్రన్న, భాను చరణ్ హరి, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

# పుష్కర ఘాట్లలో ఆదిజాంబవంతుడు, మాతంగి ముని, అరుంధతి మాత విగ్రహాలు ఏర్పాటు చేయాలి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరు: కొవ్వూరులో 2027 గోదావరి పుష్కరాల సందర్భంగా మహర్షుల విగ్రహాలతో పాటు ఆదిజాంబవంతుడు, మాతంగి ముని, అరుంధతి మాత విగ్రహాలను కూడా ప్రతిష్ఠించాలని దళిత రక్షణ దళం నాయకుడు కొడమంచిలి రమణ డిమాండ్ చేశారు. సమాజ నిర్మాణంలో అన్ని వర్గాల ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వానికి సమాన గౌరవం దక్కాలని, ఎలాంటి వివక్షకు తావులేకుండా భావితరాలకు సమాన సాంస్కృతిక గౌరవం కల్పించాలని ఆయన కోరారు.పుష్కర ఘాట్‌లో మహర్షులకు ఎంతటి గౌరవం అవసరమో, ఆదిజాంబవంతుడు, మాతంగి ముని, అరుంధతి మాతలకు కూడా అంతే ప్రాధాన్యత ఉందని రమణ స్పష్టం చేశారు. అన్ని సంప్రదాయాలకు సముచిత స్థానం కల్పించడం ద్వారానే సామాజిక సమానత్వం, ఐక్యత అనే సందేశం భావితరాలకు అందుతుందని తెలిపారు. వచ్చే గోదావరి పుష్కరాలకు కొవ్వూరు అభివృద్ధి ప్రణాళికలోనే ఈ అంశాన్ని ప్రత్యేకంగా చేర్చి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగిన స్థలాన్ని కేటాయించి విగ్రహాల ప్రతిష్ఠకు జిల్లా ప్రజాప్రతినిధులు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పింఛన్ కోసం ఎదురుచూస్తున్నారా..? ఇదిగో తేదీ వచ్చేసింది

**పెద్దకడబూరు మండలంలో కొత్త పింఛన్లకు రంగం సిద్ధం**

**సెప్టెంబర్ 7 నుంచి 16 వరకు దరఖాస్తులు.. అర్హులు అవకాశాన్ని జారవిడుచుకోవద్దు: మండల ప్రధాన కార్యదర్శి వాల్మీకి రామాంజనేయులు**

**పెద్దకడబూరు, సెప్టెంబర్ 6:**

కొత్త పింఛన్ కోసం ఎదురుచూస్తున్న పెద్దకడబూరు మండల ప్రజలకు ఎట్టకేలకు కీలక సమాచారం అందింది. కొత్త భరోసా పింఛన్ల కోసం దరఖాస్తుల స్వీకరణకు ప్రభుత్వం తేదీలను ఖరారు చేసింది. ఈ విషయాన్ని మండల ప్రధాన కార్యదర్శి వాల్మీకి రామాంజనేయులు మండల ప్రజలకు వెల్లడించారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి సెప్టెంబర్ 16వ తేదీ వరకు కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు స్వీకరించనున్నారు. దీంతో ఇప్పటివరకు పింఛన్ కోసం ఎదురుచూస్తున్న అర్హులైన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు తదితర వర్గాల్లో ఆశలు చిగురించాయి. అర్హత ఉంటే.. అవకాశం వదులుకోవద్దు!వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత కార్మికులు, మత్స్యకారులు, డప్పు కళాకారులు, సంప్రదాయ చెప్పుల తయారీదారులు, కల్లుగీత కార్మికులు, ట్రాన్స్‌జెండర్లు తదితర కేటగిరీలకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, రైస్ కార్డు/ఆదాయ ధ్రువీకరణ పత్రంతో పాటు తమ కేటగిరీకి సంబంధించిన అవసరమైన ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని వాల్మీకి రామాంజనేయులు సూచించారు. ముఖ్యంగా దరఖాస్తుల స్వీకరణకు గడువు కేవలం సెప్టెంబర్ 7 నుంచి 16 వరకు ఉండటంతో, చివరి రోజు వరకు వేచి చూడకుండా అర్హులైన వారు ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా గ్రామస్థాయిలో ప్రజలకు సమాచారం చేరవేయాల్సిన అవసరం ఉందన్నారు. "అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.. గడువు దాటిన తర్వాత ఇబ్బందులు పడకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవాలి" అని మండల



ప్రధాన కార్యదర్శి వాల్మీకి రామాంజనేయులు కోరారు.

# కాపు సామాజిక వర్గం ఐక్యతతోనే భవిష్యత్తు తోట రామకృష్ణ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న కాపు నేత మారిశెట్టి వెంకటేశ్వరరావును (గాయత్రి వెంకటేశ్వరరావు) రాష్ట్ర కాపు జేఏసీ నాయకులు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా కాపు జేఏసీ నాయకులు తోట రామకృష్ణ మాట్లాడుతూ, కాపు ఉద్యమాలలోను మరియు రాజకీయ రంగంలోనూ వెంకటేశ్వరరావు ఎప్పుడూ ఎంతో ఉత్సాహంగా పని చేసేవారని గుర్తుచేశారు. అనారోగ్యాన్ని జయించి ఆయన ఆరోగ్యంగా ఇంటికి చేరుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో కాపు నాయకులపై జరుగుతున్న వివిధ పరిణామాల గురించి ఈ సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. కాపు సామాజిక వర్గంలో ఐక్యతను చాటుతూ కష్టకాలంలో ఒకరికొకరు అండగా నిలవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర కాపు జేఏసీ జిల్లా అధ్యక్షులు చిన్నమిల్లి వెంకటరాయుడు బుధవారం కొవ్వూరు పట్టణంలోని గాయత్రి వెంకటేశ్వరరావు అనే పరామర్శించడానికి వస్తారని అన్నారుఈ కార్యక్రమంలో మైపాల రాంబాబు, తాళ్లపూడి మండలం కాపు సంఘం నాయకులు నామ ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్యాలపై బీఆర్ఎస్ నిరసన.





**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన వారం రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం వరంగల్ నగరంలో ప్రజలు, ఆటో కార్మికులు, మున్సిపల్ కార్మికుల సమస్యలపై భారీ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. వరంగల్ నగరంలో ప్రధానంగా తాగునీటి సమస్య, శానిటేషన్ సమస్యలు తీవ్రంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.అదే విధంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, డ్రైవర్లు, జవాన్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, మలేరియా సిబ్బంది తదితరుల జీతాలను తగ్గించే ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో, కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో మున్సిపల్ కార్మికుల జీతాలను పెంచి వారి జీవితాల్లో భరోసా కల్పించాం. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన జీతాలను తగ్గిస్తూ కార్మికులపై భారాన్ని మోపుతోంది.ఆటో కార్మికులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలతో మోసం చేసింది.అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీల్లో ఆటో కార్మికులకు:నెలకు ?12,000 ఆర్థిక సహాయం, ?10 లక్షల బీమా,ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు,బీమా సదుపాయాలు,ఆటోలకు సంబంధించిన అనేక హక్కులు,సౌకర్యాలు కల్పిస్తామని హామీలు ఇచ్చింది.కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయకుండా ఆటో కార్మికులను మోసం చేసింది.ఈ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వరంగల్ తూర్పు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఇంటి నుంచి సుమారు 200 ఆటోలతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్మిక నాయకులు, ఆటో కార్మికులు భారీ ర్యాలీగా బయలుదేరారు.నగరంలోని వివిధ ప్రాంతాల మీదుగా ర్యాలీ నిర్వహించి ఎంజీఎం సెంటర్‌లో రాస్తారోకో చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై మా నిరసనను తెలియజేశాం.ప్రజల సమస్యలు పరిష్కరించే వరకు, కార్మికుల హక్కులు కాపాడే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగుతుందనీ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తెలిపారు.

# భయానక స్థితిలో తహశీల్దార్.

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లాలో భయాందోళనలతో తహసీల్దార్ పోలీసులను ఆశ్రయించిన ఘటన చోటుచేసుకుంది. మందమర్రి మండల తహశీల్దార్ సతీష్ కుమార్ శర్మ ఆదివారం సాయంత్రం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తహశీల్దార్ సతీష్ మాట్లాడుతూ శనివారం రాత్రి కాంగ్రెస్ పార్టీ నాయకుడు సంగీ సంతోష్ సహా మరో ముగ్గురు తనను మందమర్రి నుండి రామకృష్ణ పూర్ వరకు వెంబడించినట్లు తెలిపారు. రాత్రి సమయంలో మరో రెండుసార్లు స్థానిక ఏం.ఎన్.ఆర్ గార్డెన్స్ చాయ్ దుకాణం అలాగే శ్రీనివాస గార్డెన్స్ వరకు వెంబడించినట్లు తెలిపారు. రాత్రి సమయంలో రెండు గంటల వరకు తన ఇంటి వద్ద రెక్కీ నిర్వహించారని అన్నారు. తీవ్రమైన భయానక పరిస్థితిలో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చట్టం పై తనకు నమ్మకం ఉందని అన్నారు.




# కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్యాలపై బీఆర్ఎస్ నిరసన.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన వారం రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం వరంగల్ నగరంలో ప్రజలు, ఆటో కార్మికులు, మున్సిపల్ కార్మికుల సమస్యలపై భారీ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. వరంగల్ నగరంలో ప్రధానంగా తాగునీటి సమస్య, శానిటేషన్ సమస్యలు తీవ్రంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.అదే విధంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, డ్రైవర్లు, జవాన్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, మలేరియా సిబ్బంది తదితరుల జీతాలను తగ్గించే ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో, కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో మున్సిపల్ కార్మికుల జీతాలను పెంచి వారి జీవితాల్లో భరోసా కల్పించాం. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన జీతాలను తగ్గిస్తూ కార్మికులపై భారాన్ని మోపుతోంది.ఆటో కార్మికులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలతో మోసం చేసింది.అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీల్లో ఆటో కార్మికులకు:నెలకు ?12,000 ఆర్థిక సహాయం, ?10 లక్షల బీమా,ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు,బీమా సదుపాయాలు,ఆటోలకు సంబంధించిన అనేక హక్కులు,సౌకర్యాలు కల్పిస్తామని హామీలు ఇచ్చింది.కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయకుండా ఆటో కార్మికులను మోసం చేసింది.ఈ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వరంగల్ తూర్పు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఇంటి నుంచి సుమారు 200 ఆటోలతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్మిక నాయకులు, ఆటో కార్మికులు భారీ ర్యాలీగా బయలుదేరారు.నగరంలోని వివిధ ప్రాంతాల మీదుగా ర్యాలీ నిర్వహించి ఎంజీఎం సెంటర్‌లో రాస్తారోకో చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై మా నిరసనను తెలియజేశాం.ప్రజల సమస్యలు పరిష్కరించే వరకు, కార్మికుల హక్కులు కాపాడే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగుతుందనీ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తెలిపారు.



## రాష్ట్ర సేవికాసమితి ఆధ్వర్యంలో.

# భద్రకాళి ఆలయంలో సామూహిక ఘోష్ ప్రదర్శన.






**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రాష్ట్ర సేవికాసమితికి 90 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చారిత్రాత్మకమైన వరంగల్ భద్రకాళి ఆలయ ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం" ప్రణవ నాదం" పేరుతో 90 మంది సేవికలు నిర్వహించిన సామూహిక ఘోష్ ప్రదర్శన భక్తులను, ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. క్రమశిక్షణ, దేశభక్తి, ఆధ్యాత్మిక చింతన కలబోతగా సాగిన ఈ కార్యక్రమం నగరంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. హనుమకొండలోని ప్రసిద్ధి గాంచిన భద్రకాళి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈ ఘోష్ ప్రదర్శన అత్యంత వైభవంగా జరిగింది. రాష్ట్ర సేవికా సమితి సేవికలు శారీరక, మానసిక దృఢత్వానికి ప్రతీకగా ఈ ప్రదర్శనను నిర్వహించారు. సమితికి చెందిన వివిధ వయసుల మహిళలు, యువతులు, బాలికలు సంప్రదాయ వేషధారణలో ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఆనక్ (డ్రమ్), వంశీ , ఝుల్లరి, శంఖం వంటి వివిధ వాద్య పరికరాలతో సేవికలు స్వరాలను పలికించారు. దేశభక్తిని పెంపొందించే వివిధ భారతీయ సాంప్రదాయ ట్యూన్స్ ను వాద్యాలపై అత్యంత ప్రతిభావంతంగా వాయించారు. అమ్మవారి సన్నిధిలో జరిగిన ఈ ప్రదర్శన భక్తిరసంతో పాటు జాతీయ భావనను పెంపొందించేలా సాగింది. మహిళల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, దేశ సేవ పట్ల అనురక్తిని పెంచడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా విచ్చేసిన రాష్ట్ర సేవికా సమితి తెలంగాణ ప్రాంత బౌద్ధిక్ ప్రముఖ్ ప్రొద్దుటూరి రూప తెలిపారు. ధర్మ, సమాజ పరిరక్షణలో, సంస్కృతి పరిరక్షణలో మహిళల పాత్ర అత్యంత కీలకమైనదన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుకు సాగాలని, స్వదేశీ చింతనను అలవర్చుకోవాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. ప్రాచీన యుద్ధ విద్యలు, వాద్య కళలు భారతీయ సంస్కృతిలో భాగమని వాటిని భావి తరాలకు అందించడమే తమ ధ్యేయమని తెలిపారు. సమయ పాలన, క్రమశిక్షణే లక్ష్యంగా ప్రతిరోజూ పొందే శిక్షణకు ఈ ఘోష్ ప్రదర్శన ఒక నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఈ తరహా కార్యక్రమాలు యువతలో, ముఖ్యంగా బాలికల్లో సన్మార్గాన్ని, ధైర్యాన్ని నూరిపోస్తాయన్నారు. ప్రదర్శన అనంతరం సేవికలందరూ భారతమాతకు ప్రణామం చేస్తూ ప్రార్థన నిర్వహించారు. ధర్మ రక్షణ, సమాజ సేవ అనే రెండు కళ్ళుగా రాష్ట్రసేవికా సమితి పనిచేస్తుందని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరూ జాతీయ ప్రయోజనాల కోసం తమ వంతు కృషి చేయాలని ఆమె కోరారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి స్ఫూర్తిదాయక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఘోష్ ప్రదర్శన నగర ప్రజల మనస్సుల్లో ఒక ప్రత్యేకమైన దేశభక్తి ఆధ్యాత్మిక అనుభూతిని నింపింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వరంగల్ వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. మాలతి, విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల అసిస్టెంట్ లెక్చరర్ కుమారి హరి విజయశ్రీ, జీవ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రముఖ వైద్యురాలు డాక్టర్ మంతెన శిరీష, రాష్ట్ర సేవికా సమితి తెలంగాణ ప్రాంత సంచాలిక డాక్టర్ మాగంటి అరుణ, తెలంగాణ ప్రాంత కార్యవాహిక శ్రీమతి శ్రీపాద రాధ, హనుమకొండ జిల్లా కార్యవాహిక సముద్రాల కవిత, వరంగల్ జిల్లా కార్యవాహిక అర్చన, ములుగు జిల్లా కార్యవాహిక వాంకుడోత్ జ్యోతి,వరంగల్ విభాగ్ కార్యవాహిక పోకల జ్యోతి, రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన వందలాదిమంది సేవికలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ అడిషనల్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్,

### వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత కుటుంబ సభ్యులు.

**వరంగల్ బ్యూరో నిల్గిరి వార్త.**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానమును ఈ రోజు ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ అడిషనల్ కమీషనర్ చంద్రశేఖర్ ఆజాద్ ఆలయాన్ని నందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఆజాద్ కి ఆలయ ఈఓ రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆజాద్ ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ప్రధానార్చకులు భద్రకాళి శేషు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆజాద్ వెంట మాజీ కార్యనిర్వహణాధికారులు జ్ఞానదేవ్ రెడ్డి, రాజేంద్రం మేడారం ఈ.ఓ శ్రీ యం. వీరస్వామి, రత్నాకర్ శర్మ తదితరులున్నారు.
అనంతరం వరంగల్ పోలీస్ కమీషనర్ శ్వేత కుటుంబ నతమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం సి.పి కుటుంబ సభ్యులకు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించారు. ఈ రోజు ఆదివారం కూడా కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలు అమ్మవారిని దర్శించుకున్నారు.





# పేరు మార్చి, జీతం కత్తిరిస్తే ఎలా

### రూ.500 నుంచి రూ.14 వేల వరకు వేతన కోతలు.

### అన్ని శాఖల ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఏకతాటిపైకి తీసుకెళ్లాలని నిర్ణయం.

### హనుమకొండలో రాష్ట్రస్థాయి కంప్యూటర్ ఆపరేటర్ల సమావేశం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



హనుమకొండ తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్లు ఆదివారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించారు. వేతనాల్లో కోతలు, హోదాల మార్పులు, ఉద్యోగ భద్రత తదితర సమస్యలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. రూ. 500 నుంచి రూ. 14,000 వరకు వేతనాలు తగ్గుతున్నాయని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి ఒకే విధమైన విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల హోదా పేరు మార్చి వేతనం తగ్గించడం ఎంతవరకు న్యాయమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పని మాత్రం పాతదే, బాధ్యతలు పాతవే, అనుభవం పాతదే, పేరు మార్చగానే జీతం ఎందుకు తగ్గాలి? అంటూ సమావేశంలో పాల్గొన్న కంప్యూటర్ ఆపరేటర్లు ప్రశ్నించారు. కంప్యూటర్ ఆపరేటర్లతో పాటు మున్సిపల్, వైద్య ఆరోగ్య, రెవెన్యూ, విద్య, పంచాయతీరాజ్, నీటి సరఫరా తదితర అన్ని శాఖల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఐక్య ఉద్యమాన్ని నిర్మించాలని సమావేశంలో నిర్ణయించారు. ఇది కేవలం కంప్యూటర్ ఆపరేటర్ల సమస్య కాదు, అన్ని శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్య. నేడు ఒకరి హోదా మారితే, రేపు మరొకరి వేతనం తగ్గవచ్చు. అందుకే అన్ని శాఖల ఉద్యోగులు కలిసి పోరాడాలి అని సమావేశంలో ఉద్యోగులు పేర్కొన్నారు. ముందుగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులను సంప్రదించి వారి సమస్యలను సేకరించాలని, ప్రజాప్రతినిధులు, మంత్రులు, ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రాలు అందించాలని నిర్ణయించారు. సమస్య పరిష్కారం కాకపోతే శాంతియుత, ప్రజాస్వామ్య పద్ధతిలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేపట్టేలా కార్యాచరణ రూపొందించారు. ప్రస్తుతం ఉద్యోగులు పొందుతున్న వేతనం కంటే ఒక్క రూపాయి కూడా తగ్గకుండా వేతన రక్షణ కల్పించాలని, హోదాలు, డిజిగ్నేషన్లు, వేతనాలను ప్రభుత్వం సమగ్రంగా సమీక్షించాలని డిమాండ్ చేశారు. ఒక్కొక్కరిగా పోరాడితే మన గొంతు చిన్నదే, అన్ని శాఖల ఉద్యోగులు ఏకమైతే మన సమస్య రాష్ట్రం మొత్తం వినాల్సిందే అని సమావేశంలో పాల్గొన్న ఉద్యోగులు స్పష్టం చేశారు. పని చేయించుకోవడానికి ఉద్యోగి కావాలి, వేతనం రక్షించడానికి ఎందుకు గుర్తుండదు? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మియాపురం శ్రీకాంత్, చరణ్, నరేష్, భరద్వాజ్, గాయత్రి, సంతోష్ కుమార్, ప్రవీణ్, మాధవి, ప్రశాంత్ బాబు, రాజు నాయక్, మహేష్ కుమార్ ,రంగా నెహ్రూ, లలిత, గంగాధర్, హరీష్, అబ్దుల్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై .

### స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ పరిధిలోని కీర్తి నగర్ కి చెందిన బిఆర్ఎస్, బీజేపీ నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం మరింత పెరుగుతోందని,కాంగ్రెస్ కుటుంబంలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.



# వాతావరణ మార్పులపై సరిహద్దులు దాటి పోరాడాలి.

### సుస్థిర భవిష్యత్ కోసం దక్షిణాసియా దేశాలు సమష్టిగా కదలాలి.

### ఆర్థికాభివృద్ధితో పాటు ప్రకృతి వనరులను కాపాడటం ప్రతి ప్రభుత్వ బాధ్యత.

### ఈరోజు తీసుకునే నిర్ణయాలే రేపటి తరాల భవిష్యత్తును నిర్ణయిస్తాయి.

### అభివృద్ధి అంటే ప్రకృతిని నాశనం చేయడం కాదు.

### ప్రకృతిని కాపాడుతూ అభివృద్ధి సాధించడమే నిజమైన సుస్థిర అభివృద్ధి.

### భూటాన్‌లో సౌత్ ఏషియా పార్లమెంటరీ సదస్సులో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



వాతావరణ మార్పులు ప్రపంచానికి పెను సవాలుగా మారుతున్న నేపథ్యంలో.. దక్షిణాసియా దేశాలు సరిహద్దులను దాటి సమష్టి కార్యాచరణతో ముందుకు సాగాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పులను ఎదుర్కోవడం ఒక్క దేశం బాధ్యత కాదని.. భవిష్యత్ తరాల కోసం ప్రాంతీయ సహకారంతో సమగ్ర పరిష్కారాలను సాధించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భూటాన్‌లో జరుగుతున్న సౌత్ ఏషియా పార్లమెంటరీ డైలాగ్ ఆన్ ఎన్విరాన్‌మెంట్, క్లైమేట్ అండ్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. దక్షిణాసియా దేశాలకు చెందిన పార్లమెంటేరియన్లు, విధాన నిర్ణేతలు, నిపుణులు ఒకే వేదికపైకి వచ్చి పర్యావరణం, వాతావరణ మార్పులు, సుస్థిర అభివృద్ధిపై ఈ సదస్సులో చర్చించడం జరిగింది. ఈ సదస్సులో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య మాట్లాడుతూ వాతావరణ మార్పుల ప్రభావం ఇప్పటికే ప్రజల జీవన విధానంపై స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అధిక ఉష్ణోగ్రతలు, అనియంత్రిత వర్షాలు, వరదలు, కరువులు, నీటి కొరత వంటి పరిణామాలు వ్యవసాయం, జీవనోపాధి, ప్రజారోగ్యం, ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. వాతావరణ మార్పులకు సరిహద్దులు లేవు. కాబట్టి పరిష్కారాలకు కూడా సరిహద్దులు ఉండకూడదు. దక్షిణాసియా దేశాలు పరస్పర సహకారంతో పనిచేసినప్పుడే వాతావరణ సంక్షోభాన్ని సమర్థంగా ఎదుర్కోగలం" అని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. పునరుత్పాదక ఇంధనం, స్వచ్ఛమైన ఇంధన వనరులు, నీటి సంరక్షణ, హరిత మౌలిక వసతులు, జీవవైవిధ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రెండింటినీ సమతుల్యంగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు, మహిళలు, యువతకు ప్రాధాన్యంవాతావరణ మార్పుల ప్రభావాన్ని ప్రత్యక్షంగా ఎదుర్కొంటున్న రైతులు, మహిళలు, యువత, పేదలు, అట్టడుగు వర్గాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని విధానాలు రూపొందించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయ పద్ధతులు, నీటి నిర్వహణ, విపత్తుల ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. భారత్ అనుభవాలను పంచుకుంటాం వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు భారత్ చేపడుతున్న పునరుత్పాదక ఇంధనం, హరిత అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు ఇతర దక్షిణాసియా దేశాలకు ఉపయోగపడేలా అనుభవాలను పంచుకోవాల్సిన అవసరం ఉందని ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. దక్షిణాసియా దేశాల పార్లమెంటేరియన్ల మధ్య ఇటువంటి సంభాషణలు మరింత పెరగాలని, ఉమ్మడి సమస్యలపై ఉమ్మడి విధానాలు--ఉమ్మడి కార్యాచరణ రూపొందించుకోవాలని ఆకాంక్షించారు. ఆర్థికాభివృద్ధితో పాటు ప్రకృతి వనరులను కాపాడటం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్న ఎంపీ డా. కడియం కావ్య.. "ఈరోజు తీసుకునే నిర్ణయాలే రేపటి తరాల భవిష్యత్తును నిర్ణయిస్తాయి. అభివృద్ధి అంటే ప్రకృతిని నాశనం చేయడం కాదు.. ప్రకృతిని కాపాడుతూ అభివృద్ధి సాధించడమే నిజమైన సుస్థిర అభివృద్ధి" అని అన్నారు. భూటాన్ వేదికగా జరుగుతున్న ఈ పార్లమెంటరీ డైలాగ్ దక్షిణాసియా దేశాల మధ్య పర్యావరణ, వాతావరణ విధానాలపై సమన్వయానికి కీలక వేదికగా నిలుస్తోందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు.

## నూతనంగా కూడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన గుండు సుధారాణిని.

### శాలువాతో సన్మానించిన సీనియర్ నాయకులు శ్రీరాముల సురేష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కూడా చైర్మన్ గా నియమితులై పదవి బాధ్యతలు స్వీకరించినటువంటి గుండు సుధారాణి ని సీనియర్ నాయకులు శ్రీరాముల సురేష్ స్వగృహంలో కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో 29వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ సురేష్, సోషల్ మీడియా ఇన్చార్జ్ సవరం బాలకృష్ణ గొర్రెమహేష్, పాక లక్ష్మణ్, రుద్ర శ్రీనివాస్, పాక మహేష్, ఎల్ఐసి శ్రీనివాస్, నల్ల సత్యం, మామునూరు వర్ధన్, తదితరులు పాల్గొన్న అనంతరం గుండు సుధారాణి రామన్నపేట లోని పోచమ్మ దేవాలయాలను సందర్శించి దర్శించుకోవడం జరిగింది ఈ సందర్భంగా పోచమ్మ తల్లి దయతోని 29 డివిజన్లోని ప్రజలందరూ నగర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరడం జరిగిందనీ అన్నారు.



# ధర్మ మార్గం ఆచరిస్తే కర్మ నుండి తప్పించుకోవచ్చు.

**శ్రీరాముడు ధర్మాత్ముడు ఉ. వేదాంత పండితులు శ్రీ గట్టు. రంగాచార్య పిలుపు .**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆదివారం స్థానిక వరంగల్ చౌరస్తా లోని శ్రీ వైభవ లక్ష్మీ షాపింగ్ మాల్ లో వారి యాజమాన్యం ఆధ్వర్యంలో ఉ.వేదాంత పండితులు శ్రీ గట్టు అరుంధతి రంగాచార్య వారి వేద మంత్రాలు ఛాతుర్మాస్య వ్రత దీక్ష ఐదవ చివరి రోజున మూడవ పక్షం ఎనిమిదవ పర్యాయం, సుందరకాండ ఆదిత్య హృదయం పరిపూర్ణము చేసి శ్రీరామ పట్టాభిషేకం వాల్మీకి రామాయణంలోని యుద్ధకాండంలో చివరి 128వ సర్గ శ్రీరాముడు రావణ సంహారం చేసి అయోధ్యకు వచ్చిన తరువాత సుగ్రీవుడు చామరం, పాదుకలు భరతుడు, కీరీటం వషిస్టుడు, రాజదండం సుగ్రీవుడు, ముద్రిక సీతమ్మకి, సప్తరుషుల మధ్య ముత్యాల హారం శ్రీరాముడు సీతమ్మకి మేడలో వేస్తే ఆ తల్లి కనుసైగ చేసి కిష్కింద నుండి లంకకి వెల్లి మన కార్య విజయం చేసిన ఆంజనేయుడికే ఈ ముత్యాలహారం అని చెప్పి సమర్పణ చేస్తుంది ఆ ఘట్టంతో శ్రీ సీతారామ పట్టాభిషేకం అవృత్తి పూర్తి ఐనది, వశిష్ఠ మహర్షి గురువు మంత్రాలతో వామదేవుడు, జాబాలి, కష్యపుడు, కాత్యాయణుడు, శ్రీయజ్ఞుడు, గౌతముడు మధ్య పట్టాభిశక్తుడయ్యాడు శ్రీరామ చంద్రుడు, శ్రీరాముడు తనతో యుద్ధం చేసిన విభీషణుడు, సుగ్రీవుడు, వానర వీరులను వస్త్రాభరణ ములతో సత్కరించారు, సీతాదేవి తన మెడలో ఉన్న విలువైన హారాన్ని హనుమంతునికి ఇచ్చుట, శ్రీరాముని పట్టాభిషేకము చూసి సుగ్రీవుడు వానర వీరులతో కలిసి కిష్కింధకు విభీషణుడి లంకకు తిరిగి వెళుటట, ధర్మ నిరతితో పదివేల పది వందల సంవత్సరాలు తన సోదరులతో కలిసి శ్రీరాముడు రాజ్య పాలన చేయుట



మొదలైన ఘట్టాలు వేద మంత్రాల మధ్య సమాపణ జరిగింది ఈ సందర్భంగా రంగాచార్య ప్రవచకులు ప్రజలను ద్దేశించి మాట్లాడుతూ ఎలాగైతే ధర్మ మార్గంలో అన్ని కష్టాలను దాటుకుని శ్రీరాముడు మహారాజుగా తన గమ్యాన్ని చేరుకున్నాడు ధర్మం మార్గం ఉత్తమమైనది అని అలాగే శ్రీరామ పట్టాభిషేక సర్గం పఠనం వల్ల ఉద్యోగం, పదోన్నతి, మరియు మీ జీవితంలో ఒడిదుడుకులని తట్టుకుని ఒక స్థిరమైన స్థానం పొందాలనుకునేవారికి శుభప్రదంగా ఉంటుందని అందరికి మంగళశాషనాలు తెలిపారు, చివరిగా వికాస తరంగిణి వారి శ్రీరామ హృదయం కలశం లో భక్తులు శ్రీరామ అనుకుంటూ బియ్యం సమర్పణ చేశారు, పండిత సన్మానం తో పరిపూర్ణమైనది, శ్రీ వైభవ లక్ష్మీ యజమాన్యం ప్రదీప్ సూరజ్, మహేష్ వారి ఆతిద్యము అమోఘం..

# తెలంగాణ పర్యాటక అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రపంచ పర్యాటక దినోత్సవం సెప్టెంబర్ 27 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక అవార్డులు--2026 కోసం పర్యాటక శాఖ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న వ్యక్తులు, సంస్థలు, ట్రావెల్ ఏజెంట్లు, టూర్ ఆపరేటర్లు, హోటళ్లు, రెస్టారెంట్లు, రిసార్టులు, పర్యాటక సంస్థలు తదితరులకు వివిధ విభాగాల్లో అవార్డులు అందించనున్నారు. రచన/ప్రచురణ, తెలంగాణ పర్యాటకంపై ఉత్తమ చిత్రం, ట్రావెల్ ఏజెంట్లు, టూర్ ఆపరేటర్లు, హోటళ్లు, రిసార్టులు, రెస్టారెంట్లు, పర్యాటక గైడ్, గ్రామీణ పర్యాటక ప్రాజెక్టు, పర్యాటక విద్యాసంస్థలు, వైద్య పర్యాటకం, వినోద పార్కులు, వినూత్న పర్యాటక ప్రాజెక్టులు, సామాజిక మాధ్యమాలు, యువ పర్యాటక క్లబ్ తదితర విభాగాల్లో అవార్డులు ప్రకటించనున్నారు.

హోటళ్లు, రెస్టారెంట్లు, రిసార్టులు తదితర విభాగాల్లో పనితీరు, వాతావరణం, పరిశుభ్రత, సేవలు, సౌకర్యాలు, పర్యాటకుల సంఖ్య, టర్నోవర్, విదేశీ మారకద్రవ్య ఆదాయం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోనున్నారు. పర్యావరణహిత విధానాలు, దివ్యాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పునరుత్పాదక ఇంధన వినియోగం, వ్యర్థాల నిర్వహణ, భద్రతా ప్రమాణాలు, కొత్త పద్ధతులు, ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు కూడా ప్రాధాన్యం ఇవ్వనున్నారు. పర్యాటక రచనల విభాగంలో తెలుగు, ఆంగ్ల భాషల్లో ప్రచురితమైన వ్యాసాలు అర్హత పొందుతాయి. ట్రావెల్ ఏజెంట్లు, టూర్ ఆపరేటర్లు, హోటళ్లు, వైద్య పర్యాటక సంస్థలు తదితరులు అవసరమైన చోట చార్టర్డ్ అకౌంటెంట్ లేదా చట్టబద్ధ ఆడిటర్ ధ్రువపత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. అవార్డుల ఎంపిక కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమిటీలు దరఖాస్తులను పరిశీలిస్తాయి. అవసరమైన సందర్భాల్లో సంబంధిత పర్యాటక ప్రాంతాలు, సంస్థలు, హోటళ్లు, రిసార్టులు తదితరాలను కమిటీ సభ్యులు స్వయంగా సందర్శించి పరిశీలిస్తారు. ఎంపికలో మార్గదర్శకాల్లో పేర్కొన్న అర్హతలు, పనితీరు, నాణ్యత, పర్యాటక రంగానికి అందించిన సేవలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. ఎంపిక ప్రక్రియలో పర్యాటక శాఖ డైరెక్టర్ నిర్ణయం తుది నిర్ణయంగా ఉంటుంది.అర్హత కలిగిన వారు పూర్తి చేసిన దరఖాస్తుతో పాటు మార్గదర్శకాల ప్రకారం అవసరమైన ప్రతిపాదనలు, ధ్రువపత్రాలు, ఫొటోగ్రాఫ్‌లు, ఇతర ఆధారాలను జతచేసి సెప్టెంబర్ 7, 2026లోగా సమర్పించాలి. దరఖాస్తులను డైరెక్టర్, పర్యాటక శాఖ, తెలంగాణ ప్రభుత్వం, కళా భవన్, రవీంద్ర భారతి, సైఫాబాద్, హైదరాబాద్--500004 చిరునామాకు పంపాలి. వివరాల కోసం 9440816065, 9440816068 నంబర్లలో సంప్రదించవచ్చని పర్యాటక శాఖ తెలిపింది.

# బాలుడి కిడ్నాప్ కథ సుఖాంతం

**24 గంటల్లో బాలుడు కిడ్నాప్ చేసిన ఛేదించిన పోలీసులు...**

**మాయమాటలతో బాలుడిని ఎత్తుకెళ్లిన మహిళ అరెస్ట్.....**

**మరో నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు....**

**కిడ్నాప్ అయినా బాలుడు ఆచూకీలభ్యం....**

**సంగారెడ్డి వద్ద గుర్తించినట్లు పోలీసులు వెల్లడి....**

నీలగిరి వార్త.

నిజామాబాద్ జిల్లాలో రెండు రోజులుగా సంచలనం రేపిన బాలుడి కిడ్నాప్ కేసు ఎట్టకేలకు సుఖాంతమైంది. మాతా శిశు ఆస్పత్రి నుంచి బాలుడినిమాయమాటలు చెప్పి తీసుకెళ్లిన మహిళను పోలీసులు అదుపులో కితీసుకున్నారుఆమెతో పాటు మరో నిందితుడిని కూడా పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. కిడ్నాప్‌కు గురైన బాలుడిని సురక్షితంగా రక్షించారు.ఆస్పత్రి వద్ద బాలుడి కిడ్నాప్బాల్కొండ మండలం నాగాపూర్ గ్రామానికి చెందిన దంపతులు తమ ఇద్దరు పిల్లలతో శనివారం చికిత్స నిమిత్తంనిజామాబాద్‌లోని మాతా శిశు ఆస్పత్రికి వచ్చారు. తల్లిదండ్రులు ఆస్పత్రిలో ఉండగా.. ఇద్దరు పిల్లలు బయటఆడుకుంటున్నారుఇదే అదనుగా భావించిన ఓ మహిళ చిన్న బాలుడికి మాయమాటలు చెప్పి అక్కడినుం చితీసు కెళ్లింది.కొద్దిసేపటి తర్వాత బాలుడుకనిపించకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తూ డయల్ 112కు కాల్ చేశారు.సీసీ కెమెరాలతో గాలింపుసమాచారం అందుకున్న పోలీసులు వెంటనే మాతా శిశు ఆస్పత్రికి చేరుకుని వివరాలు సేకరించారు. ఆస్పత్రి పరిసరాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా.. ఓ మహిళ బాలుడిని వెంట తీసుకెళ్తున్న దృశ్యాలు స్పష్టంగా



కనిపించాయి. దీంతో పోలీసులు సీసీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తును ముమ్మరం చేశారు.8 ప్రత్యేక బృందాలతో దర్యాప్తుబాలుడి కిడ్నాప్ ఘటనను పోలీసులు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు 8 ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. సీసీ కెమెరాల ఫుటేజీ, ఇతర ఆధారాల ఆధారంగా నిందితుల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలు ముమ్మరంగా దర్యాప్తు చేశాయి.ఎట్టకేలకు డీఎస్పీ శ్రీశైలం ఆధ్వర్యంలోని పోలీసు బృందాలు



బాలుడిని ఎత్తుకెళ్లిన మహిళతో పాటు మరో నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. బాలుడిని సురక్షితంగా రక్షించి తల్లిదండ్రులకు అప్పగించారు.పోలీసుల చాకచక్యంతో బాలుడి కిడ్నాప్ కేసు సుఖాంతం కావడంతో తల్లిదండ్రులు ఊపిరిపీల్చుకున్నారు.

# జాతీయ అవార్డు గ్రహీత పట్వారికి ఘన సన్మానం

**సామాజిక సేవలకు గుర్తింపుగా పద్మశాలి జిల్లా....**

**సామాజిక సేవల్లో విశిష్ట గుర్తింపు.. జాతీయ అవార్డుతో ఆర్మూర్‌కు గర్వకారణం....**

**పట్వారి సేవలు పద్మశాలి సమాజానికి ఆదర్శం: చైర్మన్ గోనె లహరి.....**

**ప్రజా సేవకు గుర్తింపుగా ఘన సన్మానం.. జ్ఞాపిక అందజేత....**

నీలగిరి వార్త.

ఆర్మూర్ మండలం కమిటీ ఆధ్వర్యంలో సత్కారం ఆర్మూర్: సామాజిక సేవలను నిరంతరం కొనసాగిస్తూ ప్రజలకు విశేష సేవలు అందిస్తున్న ఆర్మూర్ పట్టణానికి చెందిన సామాజిక సేవకులు, జాతీయ అవార్డు గ్రహీత పట్వారి సేవలను గుర్తిస్తూ పద్మశాలి జిల్లా, ఆర్మూర్ మండలం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ గోనె లహరి హాజరై పట్వారిని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ గోనె లహరి మాట్లాడుతూ.. సమాజం పట్ల బాధ్యతతో ముందుకు సాగుతూ, నిరుపేదలు, అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తూ పట్వారి అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజా సేవకు అంకితమై పనిచేయడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు.పద్మశాలి సమాజానికి చెందిన వ్యక్తి సామాజిక సేవా రంగంలో విశేషంగా రాణించి జాతీయ స్థాయిలో అవార్డు అందుకోవడం గర్వకారణమని అన్నారు. పట్వారి చేస్తున్న సేవలు పద్మశాలి సమాజానికే కాకుండా ఆర్మూర్ ప్రాంతానికి కూడా మంచి పేరు తీసుకొస్తున్నాయని తెలిపారు. యువత పట్వారి సేవలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సామాజిక సేవకు గుర్తింపుగా జాతీయ అవార్డు అందుకోవడం సాధారణ విషయం కాదని, ఎన్నో సంవత్సరాలుగా సమాజం కోసం చేసిన కృషికి లభించిన గౌరవంగా దీనిని భావించాలని అన్నారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి సేవ చేయడం ద్వారా పట్వారి ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు.ఈ సందర్భంగా పట్వారి మాట్లాడుతూ తన సేవలను గుర్తించి సన్మానించిన పద్మశాలి జిల్లా, ఆర్మూర్ మండలం కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు లభించిన గౌరవం మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా సమాజ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగాకొనసాగిస్తానని తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, కమిటీ సభ్యులు, సామాజిక సేవకులు, ప్రముఖులు తదితరులు పాల్గొని పట్వారికి అభినందనలు తెలిపారు.







# వేడుకగా వురిమళ్ల ఫౌండేషన్ పురస్కారాల పండుగ

**-చిమ్మపూడికి**

**భోగోజు సముద్రమ్మ -పురుషోత్తం స్మారక పురస్కార ప్రదానం**

**-కథల కవితల సంకలనం ఆవిష్కరణ**

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 6ః

వురిమళ్ళ ఫౌండేషన్ 8వ వార్షికోత్సవ సందర్భంగా ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన పురస్కారాల పండుగ వైభవంగా వేడుకగా జరిగింది. తొలుత భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం, వురిమళ్ళ శ్రీరాములు, పద్మజ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దాసరోజు శ్రీనివాస్ అధ్యక్షతన కథలు, కవితల పుస్తకాల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారాన్ని ప్రముఖ సాహితీవేత్త చిమ్మపూడి శ్రీరావుమూర్తికి వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు వురిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్‌రావు అందచేశారు. అనంతరం కథల పుస్తకాన్ని నామా పురుషోత్తం పరిచయం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు, ప్రముఖ కవి, విమర్శకులు ప్రసేన్ మాట్లాడుతూ నిర్విఘ్నంగా సాహిత్య సేవ చేయడం ప్రశంసనీయ అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో కథలు కవితలు పోటీలు నిర్వహించి నగదు బహుమతి ఇవ్వడమే కాకుండా వారి రచనలను పుస్తకంగా తీసుకరావడం అభినందనీయమన్నారు. అంతేకాకుండా బాల సాహిత్యాన్ని ప్రోత్సాహిస్తూ విద్యార్థుల రచనలు పుస్తకంగా తీసుకువచ్చి వారిచేత ఆవిష్కరించడం గొప్ప విషయం అన్నారు. కాళోజి అవార్డు గ్రహీత సీతారాం, ప్రముఖ రచయిత్రి కొండపల్లి నిహారిణీ, బాలసాహితి వేత్త మధుసూదన్ రాజు, ఎస్‌వి యూనివర్సిటీకి చెందిన బ్రహ్మానందరెడ్డి, ప్రముఖ సామాజిక వేత్త పారుపల్లి ఝాన్సీ, సామాజిక చైతన్య వేదిక సుమతి తదితరులు సభనుద్దేశించి మాట్లాడుతూ వురిమళ్ల ఫౌండేషన్ సేవలను కొనియాడారు. అనంతరం కథల, కవితల విజేతలకు నగదు పురస్కారాలు అందచేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కవులు స్పందన తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షరాలతోవ నిర్వాహకులు నామా పురుషోత్తం రాచమ ల్ల ఉపేందర్ ఖమ్మం సాహితీ మిత్రులు పాల్గొన్నారు.





# కేంద్ర మంత్రి బండి సంజయ్ నీకు కలిసిన.

**వరంగల్ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి కర్నె రవీందర్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆదివారం కేంద్ర హోం మంత్రి బండి సంజయ్ అన్న కూతురు వివాహ వ వేడుకల్లో వరంగల్లో ఓబీసీ ప్రధాన కార్యదర్శి కర్నె రవీందర్ మంత్రి బండి సంజయ్ ని కలిశారు.




# అసెంబ్లీ సమావేశాలకు బీజేపీ ముందస్తు వ్యూహం

**కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై అసెంబ్లీలో నిలదీస్తాం....**

**తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యేలు వెల్లడి...**

నీలగిరి వార్త.

హైదరాబాద్: నేటి నుంచి జరగనున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో పార్టీ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు సమావేశమయ్యారు. సోమవారం జరగనున్న అసెంబ్లీ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే అంశాలతో పాటు రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు, ప్రభుత్వ పాలనపై చర్చించేందుకు బీజేపీ శాసనసభాపక్షం ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసింది.అసెంబ్లీలో ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, అమలు చేస్తున్న పథకాలు, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సమావేశంలో నిర్ణయించినట్లు బీజేపీ నాయకులు తెలిపారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ఎమ్మెల్యేలంతా సమష్టిగా పోరాడతామని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తోందని బీజేపీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు విమర్శించారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇకనైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. “రేవంత్‌రెడ్డి.. తెలంగాణ ప్రజలకు ఇంకా ఎన్ని నెలలు అబద్ధాలు చెబుతారు?” అంటూ బీజేపీ నాయకులు ప్రశ్నించారు.అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ప్రతి బీజేపీ ఎమ్మెల్యే సిద్ధంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్తామని నాయకులు స్పష్టం చేశారు.

# నేటి నుండి తెలంగాణలో వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు...!

నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్ర వర్షాకాల సమావేశాలు రేపటి నుంచి ప్రారంభం కానున్నాయి, ఈసారి అసెంబ్లీ సమావేశాలు వాడి వేడిగా జరిగే అవకాశం ఉందని తాజాగా గుత్తా సుఖేందర్ రెడ్డి, తెలిపారు. ఈ నేపథ్యంలో సమావేశాల నిర్వహ ణ, వసతులు, భద్ర తా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధి కారులు, పోలీసుశాఖ ఉన్నతాధికారులతో శనివారం సాయంత్రం శాసన పరిషత్ సమావేశ మందిరం లో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సన్నాహక సమావేశంనిర్వహించారు. ఈ క్రమంలో పోలీస్, ఇంటలిజెన్స్ విభాగాలు అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. రేపటి నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని స్పీకర్ కోరారు. అలాగే అన్ని శాఖల అధికారులను అందుబాటులో ఉంచుతామన్నారు.




## ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో

### జర్నలిస్టు కాలని హనుమాన్ ఆలయంలో స్వచ్ఛ భారత్....

నీలగిరి వార్త.

ఆర్మూర్ పట్టణంలోని జర్నలిస్టు కాలనిలో గల శ్రీ భక్తాంజనేయ మందిరం ఆవరణలో ఆదివారం స్వచ్ఛభారత్కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయం ఆవరనలో ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలు, పిచ్చిమొక్కలు, చెత్త చెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకె శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఒక గంట నినాదంతో నిర్వహిస్తున్న స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా 70వ ఆదివారం జర్నలిస్టు కాలనిలో గల హనుమాన్ ఆలయంలో స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించామన్నారు. ప్రతి రోజు కాలనీ వాసులు దర్శించుకొనే ఈ ఆలయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయాన్ని సర్వాంగ సుందరంగాతీర్చిదిద్దామన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు పుప్పాల శివరాజ్, గౌరవ అధ్యక్షులు గడ్డం శంకర్, ఆలయ కమిటీ సభ్యులు ఎల్ కుమార్, కొక్కెర భూమన్న,సత్యనారాయణ గౌడ్, సురేష్ మరియు కాలనీ వాసులు ఈ స్వచ్ఛ కార్యక్రమంలోఉత్సాహంగాపాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు సుంకె నిశాంత్, వేద రాజ్ కుమార్, జంగిడి భోజన్న, రాహుల్రాజ్, గుర్రం రాకేష్, కుకింగ్ నరేష్, గణేష్, నూకల ఆదిత్య, మహేష్ అగర్వాల్, కృషివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు శ్రీ సుంకె శ్రీనివాస్





## తాతయ్యపై ప్రేమతో క్రీడా దుస్తుల వితరణ

### దావూద్ పటేల్ జ్ఞాపకార్థం 20 క్రీడా దుస్తువుల అందజేత....

నీలగిరి వార్త.

ఆర్మూర్ మండలంలోని మామిడిపల్లి ఉన్నత పాఠశాల క్రీడాకారులకు సీనియర్ క్రీడాకారులైన అన్నదమ్ములు సోహెఫ్, షాహిద్‌లు తమ తాతయ్య దావూద్ పటేల్‌పై ఉన్న ప్రేమతో క్రీడా దుస్తువులను అందజేశారు. దాదాపు రూ.10 వేల విలువైన 20 క్రీడా దుస్తువులను పాఠశాల క్రీడాకారులకు అందించారు.తమ తాతయ్య దావూద్ పటేల్ పేరుతోక్రీడాకారులకుదుస్తువులను అందించడం అభినందనీయమని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థులు చదువ ఒక్కరూ ముందుకు రావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ దొంతుల రవీందర్, పాఠశాల వ్యాయామఉపాధ్యాయుడు బాజం రాజేశ్వర్, ఉపాధ్యాయ బృందం, క్రీడాకారులు పాల్గొన్నారు.



# కరెంట్ తీగలకు తగిలి గణపతి తలభాగం పూర్తిగా ధ్వంసం

### కోరుట్ల నుండి కామారెడ్డి తరలిస్తున్న సమయంలో...

### పెర్కిట్ శుక్రవారం దేవి ఆలయం వద్ద జరిగిన ఘటన...

### 20 మంది యువకులకు తప్పిన ప్రమాదం..

### అప్రమత్తమైన పోలీసులు విద్యుత్ అధికారులు...

నీలగిరి వార్త.

ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని పెర్కిట్ శుక్రవారం దేవి ఆలయం వద్ద శుక్రవారం అనూహ్య ఘటన చోటుచేసుకుంది. కోరుట్ల నుంచి కామారెడ్డికి తరలిస్తున్న భారీ గణపతి విగ్రహం విద్యుత్ స్తంభానికి ఉన్న తీగలకు తగలడంతో విగ్రహం తలభాగం పూర్తిగా తెగి కిందపడిపోయింది. విగ్రహాన్ని తరలిస్తున్న వాహనంలో ఉన్న సుమారు 20 మంది యువకులకు పెను ప్రమాదం తప్పింది. ఘటనతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు, విద్యుత్ శాఖ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసులు చర్యలు చేపట్టి రాకపోకలను క్లియర్ చేశారు. భారీ విగ్రహాలను తరలించే సమయంలో విద్యుత్ తీగలు, రహదారి పరిస్థితులనుముందుగానే పరిశీలించాలని స్థానికులు సూచిస్తున్నారు. మండపాల నిర్వాహకులు పెద్ద విగ్రహాలను తీసుకువచ్చే విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, లేకపోతే యువకులతో పాటు తల్లిదండ్రులు కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ విగ్రహాల తరలింపులో భద్రతా చర్యలపై అధికారులు మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.











# అయ్యప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలను పరామర్శ

### గల్ఫ్ కార్మికుడి కుటుంబానికి అయ్యప్ప శ్రీనివాస్ అండ....

### మోహన్ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం....

నీలగిరి వార్త.

ఉపాధి కోసం దుబాయ్‌కు వెళ్లి గుండెపోటుతో మృతి చెందిన ఆలూర్ గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు ముదిరాజ్ మోహన్ (40) కుటుంబానికి అయ్యప్ప శ్రీనివాస్ అండగా నిలిచారు. మోహన్ గత ఆగస్టు 4న దుబాయ్‌లో గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. మోహన్ మృతివార్త తెలుసుకున్న అయ్యప్ప శ్రీనివాస్ ఆయన స్వగృహానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం మోహన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు.అయ్యప్ప శ్రీనివాస్ వ ా ట ్ల ా డ ు త ూ . . కుటుంబాన్నిపోషించేందుకు పరాయి దేశానికి వెళ్లిన మోహన్ అకాల మరణం చెందడం ఎంతో బాధాకరమని, ఆయన మృతితో కుటుంబానికి తీరని లోటు ఏర్పడిందన్నారు. కష్టకాలంలో ఉన్న బాధిత కుటుంబానికి తనవంతు సహాయంగా రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు.మోహన్ కుటుంబ పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారికి అర్హత మేరకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇతర సహాయాలు అందేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులోనూ అయ్యప్ప ఫౌండేషన్ తరఫున బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అయ్యప్ప ట్రస్ట్ సభ్యులు, గ్రామస్తులు, మోహన్ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ఫీజు బకాయిల విడుదల కోసం నేడు చలో ఇందిరా పార్క్ లో ధర్నా

నీలగిరి వార్త.

విజయవంతం చేయాలి.బీజేపీ జిల్లా అధ్యక్షులు,దినేష్ పటేల్ కులాచారి బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రేపు నిర్వహించనున్న చలో ఇందిరా పార్క్ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.రాష్ట్రంలో వేలాది మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం ఎదురుచూస్తున్నారని, బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న మొత్తం ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల కోసం బీజేపీ ఎప్పటికీ పోరాటం చేస్తుందని, ప్రభుత్వం సమస్యను పరిష్కరించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని దినేష్ పటేల్ కులాచారి హెచ్చరించారు.రేపు నిర్వహించే ధర్నాకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయనకోరారు.అదేవిధంగా నిజాంసాగర్ కింది భాగంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు విడుదల చేయాలని బీజేపీ రైతుల తరఫున డిమాండ్ చేసిందన్నారు. ఈ సమస్యపై జిల్లా ఇంచార్జి కలెక్టర్‌ను కలిసి రైతుల సమస్యను వివరించడం జరిగిందన్నారు.అదే విదంగా మంత్రి ఉత్తమ్ కుమార్ కి కూడా లేఖ రాయడం జరిగింది అన్నారు బీజేపీ విజ్ఞప్తికి స్పందించి నీరు విడుదల చేసినందుకు జిల్లా ఇంచార్జి కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కొంత మంది ఒక్క లెటర్ రాయకున్నా మేము చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం నిజాంసాగర్ కింది భాగానికి నీరు విడుదల చేసినందున రేపు చేపట్టాల్సిన నిరాహార దీక్షను వాయిదా వేసుకుంటున్నామని తెలిపారు. భవిష్యత్తులో మళ్లీ రైతులకు సాగునీటి విషయంలో ఇబ్బందులు ఎదురైతే రైతుల పక్షాన బీజేపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర బీజేవైఎం కో కోశాధికారి ఆమంద్ విజయ్ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం చేపడుతున్న రేపటి చలో ఇందిరా పార్క్ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం నిర్వహిస్తున్న ఈ పోరాటానికి జిల్లా నుంచి బీజేవైఎం నాయకులు, యువకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. విద్యార్థుల హక్కుల కోసం యువమోర్చా ముందుండి పోరాడుతుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయాలని ఆమంద్ విజయ్ కృష్ణ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనకార్ లక్ష్మి నారాయణ, నాగోల్ల లక్ష్మి నారాయణ,ఎా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బిళోజి నాయక్,మోర్చా అధ్యక్షులు పురుషోత్తం,బీసీ మోర్చా అధ్యక్షులు బొబ్బిలి వేణు గోపాల్,కిసాన్ మోర్చా అధ్యక్షులు తిరుపతి రెడ్డి,కార్పొరేటర్లు బెల్లల్ శశాంక్,గిరిబాబు, అర్జున్ రెడ్డి, రాకేష్, రాజ్ గణేష్,ఆనంద్, ఆనంద్ రావు,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.







# నేడు అలిమ్కో గుర్తింపు శిబిరం

### దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకరణాల ఎంపిక....

### దివ్యాంగ విద్యార్థులకు అండగా అలిమ్కో.. నేడు సహాయ ఉపకరణాల గుర్తింపు శిబిరం....

### 18 ఏళ్లలోపు దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి: ఎంఈఓ రవీందర్....

నీలగిరి వార్త.

ఆర్మూర్ పట్టణంలోని భవిత ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యా వనరుల కేంద్రం ప్రాంగణంలో సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం, అలిమ్కో సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకరణాల అందజేతకు్నా నుంచి 18 సంవత్సరాల లోపు వయస్సు కలిగి సెరిబ్రల్ పాల్సీ, వినికిడి లోపం, ఆర్థో, దృష్టి లోపం తదితర వైకల్యాలతో ఉన్న విద్యార్థులు ఈ శిబిరానికి హాజరుకావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ గత మూడేళ్లుగా ఎలాంటి సహాయ ఉపకరణాలు పొందని విద్యార్థులు మాత్రమే ఈ శిబిరానికి అర్హులని తెలిపారు.శిబిరానికి హాజరయ్యే దివ్యాంగ విద్యార్థులు ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్, యూడీఐడీ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, వైట్ రేషన్ కార్డు జిరాక్స్ ప్రతులతో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే శిబిరంలో అలిమ్కో అధికారులు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి, సహాయ ఉపకరణాలు పొందేందుకు అర్హులను ఎంపిక చేస్తారని రవీందర్ తెలిపారు. గుర్తించిన అర్హులైన విద్యార్థులకు త్వరలో తేదీని ప్రకటించి ఉచితంగా సహాయ ఉపకరణా లుఅందజేస్తామని వివరించారు.



## ఇరుముడి' నుంచి 'కార్తీకమాసం' వీడియో సాంగ్ విడుదల!




మాస్ మహారాజా రవితేజ హీరోగా, శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'ఇరుముడి' నుంచి మరో క్రేజీ పాట విడుదలైంది. ఇప్పటికే "మల్లెపూల పల్లకి" వీడియో సాంగ్‌ను విడుదల చేసిన మేకర్స్ తాజాగా మరో పాటను వదిలారు. అయ్యప్ప స్వామి భక్తి దీక్ష విశిష్టతను, ఆధ్యాత్మిక పరివర్తనను అత్యంత హృద్యంగా ఆవిష్కరిస్తూ రూపొందించిన 'కార్తీకమాసం..' అంటూ సాగే పూర్తి వీడియో గీతాన్ని చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసింది. ప్రస్తుతం ఈ పాట సోషల్ మీడియాలో ఆధ్యాత్మిక ప్రియులను, ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ చిత్రంలో రవితేజ పాత్రలో వచ్చే భావోద్వేగాలు, జీవితంలో అలవాటైన చెడు వ్యసనాలను పూర్తిగా మానుకొని, కఠినమైన అయ్యప్ప దీక్షను భక్తిశ్రద్ధలతో ఎలా కొనసాగించారనే పట్టుదలను ఈ పాటలో దర్శకుడు చాలా చక్కగా చూపించారు. ఒక వ్యక్తి తన అంతరాత్మతో పోరాడుతూ ఆధ్యాత్మిక మార్గం వైపు అడుగులు వేసే ప్రయాణానికి ఈ పాట అద్దం పడుతోంది. సినిమాలోని కథాబలానికి ఈ గీతం ప్రధాన ఆకర్షణగా నిలవనుందని తాజా వీడియో చూస్తే స్పష్టమవుతోంది. సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్‌కుమార్ అందించిన బాణీలు ఈ పాటకు ప్రాణం పోశాయి. హృదయానికి హత్తుకునేలా ఉన్న ట్యూన్స్‌తో పాటు, ఈ పాటకు స్వయంగా దర్శకుడు శివ నిర్వాణ అందించిన సాహిత్యం మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తి భావాలతో పాటు జీవిత సత్యాలను ప్రతిబింబించేలా ఉన్న ఈ పదాలు శ్రోతలను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. రవితేజ నటన, జీవీ ప్రకాష్ సంగీతం, శివ నిర్వాణ సాహిత్యం–దర్శకత్వం అన్నీ కలిసి ఈ పాన్ని ఒక మ్యూజికల్ మాస్టర్‌పీస్‌గా మలిచాయి.

## నాని 'ది పారడైజ్' విడుదల వాయిదా? మళ్లీ మారనున్న రిలీజ్ డేట్!




నేచురల్ స్టార్ నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'ది పారడైజ్' విడుదల తేదీపై ఫిలింనగర్‌లో రకరకాల చర్చలు జరుగుతున్నాయి. మొదట ఈ సినిమాను సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని భావించినప్పటికీ, పోస్ట్ ప్రొడక్షన్ పనులు మరియు వీఎఫ్‌ఎక్స్ వర్క్ కారణంగా ఈ మూవీ రిలీజ్ మరోసారి వాయిదా పడనుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. సెప్టెంబర్ 24 నుంచి ఈ చిత్రాన్ని వెనక్కి జరిపి అక్టోబర్ 9వ తేదీకి విడుదల చేసే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు ఫిలిం సర్కిల్స్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. అయితే, ఈ వాయిదా వార్తలపై చిత్ర నిర్మాణ సంస్థ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక స్పష్టత రాలేదు. త్వరలోనే దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

## మోక్షజ్ఞ ఎంట్రీ: వశిష్ట దర్శకత్వంలో నందమూరి వారసుడి మొదటి సినిమా



నందమూరి నటసింహం బాలకృష్ణ వారసుడిగా టాలీవుడ్ ఎంట్రీ కోసం ఎదురుచూస్తున్న మోక్షజ్ఞ సినీ ప్రవేశానికి రంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా మోక్షజ్ఞ తొలి సినిమాపై రకరకాల వార్తలు వినిపిస్తుండగా, తాజాగా టాలీవుడ్ వర్గాల్లో ఓ ఆసక్తికరమైన క్రేజీ అప్‌డేట్ వైరల్ అవుతోంది. 'బింబిసార' మరియు 'విశ్వంభర' వంటి భారీ ప్రాజెక్ట్‌లతో టాలెంటెడ్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్న మల్లాడి వశిష్ట దర్శకత్వంలో మోక్షజ్ఞ తన మొదటి చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. నందమూరి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ డెబ్యూ ప్రాజెక్ట్ కోసం వశిష్ట వినిపించిన కథ మోక్షజ్ఞ బాడీ లాంగ్వేజ్ మరియు ఇమేజ్‌కు సరిగ్గా సరిపోయేలా ఉండటంతో బాలయ్య వెంటనే అంగీకరించినట్లు ఇండస్ట్రీ వర్గాల టాక్. వాస్తవానికి గతంలో ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో మోక్షజ్ఞ ఎంట్రీ ఉంటుందని అధికారికంగా ప్రచారం జరిగినప్పటికీ, కొన్ని కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ ముందుకు వెళ్లలేదు. దీంతో ఈసారి ఒదమూరి బాలకృష్ణ తన కుమారుడి లాంచింగ్ విషయంలో కథ, డైరెక్టర్ ఎంపికతో పాటు ప్రతి పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంచ్ చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. నందమూరి వంశం నుంచి రాబోతున్న మరో వారసుడి తొలి అడుగులు బాక్సాఫీస్ వద్ద ఏ స్థాయి సంచలనాలు సృష్టిస్తాయోనని అభిమానులు ఇప్పటి నుంచే భారీ అంచనాలతో ఎదురుచూస్తున్నారు. అయితే ఈ వార్తలపై నందమూరి కుటుంబం లేదా చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

## ఈశ్వర్ సాయితో వివాదం.. ఆత్మహత్యకు యత్నించిన ఫోక్ డ్యాన్సర్ మాధురి రాథోడ్!



ఫోక్ సాంగ్స్ మరియు డ్యాన్స్‌లతో తెలుగు ప్రేక్షకుల మధ్య ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి, గాయని మాధురి రాథోడ్ జీవితంలో తీవ్ర విషాదకర పరిణామం చోటుచేసుకుంది. కొద్దికాలంగా తోటి ఫోక్ డ్యాన్సర్ ఈశ్వర్ సాయితో నడుస్తున్న వివాదం, తనకు జరుగుతున్న అన్యాయాన్ని తట్టుకోలేక ఆమె తీవ్ర నిర్ణయం తీసుకున్నారు. న్యాయం దక్కలేదన్న తీవ్ర మనోవేదనతో మాధురి రాథోడ్ తన నివాసంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపింది. కొద్దిరోజులుగా మాధురి రాథోడ్ మరియు ఈశ్వర్ సాయిల వ్యక్తిగత వివాదాలకు సంబంధించిన విషయాలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఈ వివాదానికి సంబంధించి ఈశ్వర్ సాయి తప్పు తన వైపు లేదంటూ వీడియోలు విడుదల చేసి బుకాయించే ప్రయత్నం చేయగా, ఆయన తనను పెళ్లి పేరుతో నమ్మించి మోసం చేశాడని మాధురి రాథోడ్ గట్టిగా ఆరోపించారు. ఈ మోసాన్ని మోయలేక ఆమె పోలీసులను ఆశ్రయించి నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారు. అయితే, పోలీసులకు కంప్లైంట్ ఇచ్చి ఇన్ని రోజులు గడుస్తున్నా నిందితుడైన ఈశ్వర్ సాయిని అరెస్ట్ చేయకపోవడం పట్ల ఆమె తీవ్ర నిరాశకు గురయ్యారు. ఈ క్రమంలోనే పోలీసుల తీరుపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నార్సింగి పోలీసులు ఈశ్వర్ సాయిని ఈ కేసు నుండి తప్పించడానికి తెరవెనుక ప్రయత్నాలు చేస్తున్నారని, తనకు పోలీసుల నుంచి కూడా సరైన న్యాయం అందడం లేదన్న తీవ్ర ఆవేదన ఆమెను కుంగదీసింది. ఈ నిరాశతోనే ఆమె తన ఇంట్లో ఎవరికీ అందుబాటులో లేకుండా ఫ్యాన్‌కు ఉరివేసుకొని బలవన్మరణానికి యత్నించారు. అదృష్టవశాత్తు కుటుంబ సభ్యులు సమయానికి స్పందించి వెంటనే ఇంటి తలుపులు పగలగొట్టి, ఫ్యాన్‌కు వేలాడుతున్న మాధురిని కిందకు దించి ప్రాణాలతో కాపాడారు. సకాలంలో కుటుంబ సభ్యులు అప్రమత్తం కావడంతో ఆమె ప్రాణాపాయం నుండి బయటపడినప్పటికీ, ఒక కళాకారిణికి జరిగిన అన్యాయం మరియు వ్యవస్థ నుండి సరైన స్పందన రాకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి తనకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని మాధురి రాథోడ్ వర్గాలు కోరుతున్నాయి.

## ఘనంగా 'మండాడి' ప్రీ రిలీజ్ ఈవెంట్.. సినిమాపై హైప్ పెంచేసిన చిత్ర యూనిట్

తమిళ వర్సటైల్ నటుడు సూరి, టాలీవుడ్ ట్రెండ్ సెట్టింగ్ యంగ్ హీరో సుహాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక మరియు విభిన్నమైన ఇంటెన్స్ యాక్షన్ డ్రామా 'మండాడి'. ప్రముఖ నిర్మాత ఎల్రెడ్ కుమార్ సమర్పణలో ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ పతాకంపై టాలెంటెడ్ డైరెక్టర్ మతిమారన్ పుగళేంది ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. బోట్ రేసింగ్ ప్రధానాంశంగా, ఎవ్వరూ చూడని సరికొత్త సముద్రపు నేపథ్యంలో అత్యంత రిస్క్‌తో కూడిన ఛాలెంజింగ్ పరిస్థితులలో ఈ సినిమాను రూపొందించారు. ఇందులో టాలెంటెడ్ నటి మహిమా నంబియార్ కథానాయికగా నటిస్తుండగా.. సత్యరాజ్, రవీంద్ర విజయ్, మిథున్, బాల శరవణన్ వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో ప్రేక్షకులను అలరించనున్నారు. సెప్టెంబర్ 10న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతున్న తరుణంలో, చిత్ర యూనిట్ హైదరాబాద్‌లో అత్యంత ఘనంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు శివ నిర్వాణ ముఖ్య అతిథిగా విచ్చేసి సినిమా పోస్టర్లు, ప్రమోషనల్ కంటెంట్‌పై ప్రశంసలు కురిపిస్తూ యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో హీరో సుహాస్ మాట్లాడుతూ.. తన సినీ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులను దాటుకుంటూ ఈ స్థాయికి చేరుకున్నానని భావోద్వేగంగా పంచుకున్నారు. ఈ రోజు గురువారపు పండుగ రోజున తన ఉపాధ్యాయులు తన ముందే ఉండటం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ చిత్రంలో మహిమ, రవీంద్ర విజయ్, సూరిల అభినయం సినిమాకు ప్రధాన ప్రాణంగా నిలుస్తాయని, ఇదొక వినూత్న థియేట్రికల్ అనుభూతిని ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తమిళ నటుడు సూరి తనదైన శైలిలో మాట్లాడుతూ.. తెలుగు ప్రేక్షకులు తనపై చూపిస్తున్న ఆప్యాయతకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే తను అనర్గళంగా తెలుగు మాట్లాడటానికి ప్రయత్నిస్తానని చెప్పి అందరినీ నవ్వించారు. సుహాస్‌తో కలిసి పనిచేయడం తనకు ఎంతో తృప్తినిచ్చిందని, బోట్ రేసింగ్ మరియు యాక్షన్ ఎపిసోడ్స్ ఆడియన్స్‌కు సరికొత్త లోకాన్ని పరిచయం చేస్తాయని పేర్కొన్నారు. ఈ వేడుకలో పాల్గొన్న ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులు మాట్లాడుతూ.. సముద్రపు అలల మధ్య, ప్రాణాలకు తెగించి ఈ సినిమాను ఎంతో కష్టపడి షూట్ చేశామని తెలిపారు. ముఖ్యంగా మైత్రి మూవీ మేకర్స్ అధినేత నవీన్ తమకు అందించిన అనూహ్య సహకారాన్ని, ఓటీటీ డీల్స్‌లో ఆయన చేసిన మేలును ప్రొడ్యూసర్ ఎల్రెడ్ కుమార్ కృతజ్ఞతాపూర్వకంగా గుర్తుచేసుకున్నారు. ఈ ఈవెంట్‌కు స్పెషల్ గెస్ట్‌గా విచ్చేసిన ప్రముఖ డైరెక్టర్ శివ నిర్వాణ మాట్లాడుతూ.. 'మండాడి' చిత్రంలోని కొన్ని కీలక సన్నివేశాలు, రషెస్ చూసినప్పుడే ఈ సినిమా ఘనవిజయం సాధించడం ఖాయమని ఫిక్స్ అయ్యానని, భవిష్యత్తులో ఈ చిత్రానికి జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు దక్కుతాయని జోస్యం చెప్పారు. మరో అతిథిగా విచ్చేసిన హిట్ డైరెక్టర్ శైలేష్ కొలను మాట్లాడుతూ.. సముద్రంలో బోట్ షాట్స్ తీయడంలోని కష్టాలను ప్రస్తావిస్తూ, సినిమా మొత్తం సముద్రంలోనే తెరకెక్కించడం సాహసోపేతమని, ఇందుకు యూనిట్ అంకితభావాన్ని కొనియాడాలని అన్నారు. మొత్తానికి, విభిన్నమైన కథాంశంతో, పవర్‌ఫుల్ యాక్షన్ ఎమోషన్స్‌తో, బోట్ రేసింగ్ బ్యాక్‌డ్రాప్‌తో రాబోతున్న 'మండాడి' సినిమా సెప్టెంబర్ 10న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి!




## ఎన్టీఆర్ సినిమాలో అదిరిపోయే స్పెషల్ సాంగ్.. భారీ సెట్‌లో ఇద్దరు హీరోయిన్లతో మాస్ ట్రీట్!



యంగ్ టైగర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. 'డ్రాగన్' లేదా 'బ్రూస్ లీ' అనే వర్కింగ్ టైటిల్స్‌తో ప్రచారంలో ఉన్న ఈ సినిమా ఇప్పటికే భారీ హైప్‌ను సొంతం చేసుకుంది. 'కేజీఎఫ్', 'సలార్' వంటి సినిమాలతో తనదైన యాక్షన్ బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్న ప్రశాంత్ నీల్.. ఎన్టీఆర్‌ను ఎలా చూపించబోతున్నారనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. ఇక ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఓ క్రేజీ అప్‌డేట్ ఇండస్ట్రీ వర్గాల్లో వైరల్ అవుతోంది. సినిమా కోసం ఓ భారీ స్పెషల్ సాంగ్‌ను చిత్రీకరించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఈ పాట కోసం ప్రత్యేకంగా భారీ సెట్‌ను నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రశాంత్ నీల్ సినిమాల్లో యాక్షన్ సన్నివేశాలతో పాటు భారీ విజువల్స్‌కు కూడా ప్రత్యేక స్థానం ఉంటుంది. అదే తరహాలో ఎన్టీఆర్ సినిమాకు కూడా ఆయన స్పెషల్ సాంగ్‌ను భారీ స్థాయిలో డిజైన్ చేస్తున్నట్లు టాక్. ఈ పాట కోసం ప్రత్యేకంగా భారీ సెట్‌ను సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. పాటలో కనిపించే విజువల్స్ ప్రేక్షకులకు థియేటర్‌లో మాస్ ట్రీట్ ఇచ్చే విధంగా ఉండబోతున్నాయని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. సినిమా కథ, యాక్షన్‌తో పాటు ఈ పాట కూడా హైలైట్‌గా నిలిచేలా ప్రశాంత్ నీల్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఈ స్పెషల్ సాంగ్‌లో ఎన్టీఆర్‌తో పాటు సినిమాలో కథానాయికలుగా నటిస్తున్న రుక్మిణీ వసంత్, మరో హీరోయిన్ కూడా కలిసి స్టెప్పులు వేయనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఎన్టీఆర్‌కు మాస్ డ్యాన్స్‌లో ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దీంతో ప్రశాంత్ నీల్ మార్క్ మాస్ మేకింగ్‌కు ఎన్టీఆర్ డ్యాన్స్ జోడైతే ఈ పాట అభిమానులకు పండుగలా ఉంటుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ముఖ్యంగా భారీ సెట్స్, గ్రాండ్ కొరియోగ్రఫీ, స్టార్ హీరోతో పాటు ఇద్దరు హీరోయిన్ల పెర్ఫార్మెన్స్‌తో ఈ సాంగ్‌ను ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం. ఎన్టీఆర్--ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్నట్లు ఇప్పటికే ప్రచారం జరుగుతోంది. ప్రశాంత్ నీల్ తన సినిమాల్లో యాక్షన్ సీక్వెన్స్‌లను అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కిస్తారనే విషయం తెలిసిందే. ఈసారి ఎన్టీఆర్ ఇమేజ్‌కు తగ్గట్టుగా యాక్షన్‌ను మరింత పవర్‌ఫుల్‌గా డిజైన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. కథలోని యాక్షన్ ఎపిసోడ్స్, హీరో క్యారెక్టరైజేషన్, భారీ సెట్స్ సినిమాకు ప్రధాన బలాలుగా నిలుస్తాయని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్.

## అంతా రాములోరు చూసుకుంటారు.. గోదావరి నేపథ్యంలో సంగీత్ శోభన్ కొత్త సినిమా!




యంగ్ హీరో సంగీత్ శోభన్ వరుసగా విభిన్నమైన కథలను ఎంచుకుంటూ టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్నారు. ఇప్పుడు ఆయన మరో ఆసక్తికరమైన రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రంలో మాలీవుడ్ నటి అనస్వర రాజన్ కథానాయికగా నటిస్తోంది. అందమైన గోదావరి ప్రాంతం నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు 'అంతా రాములోరు చూసుకుంటారు' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను చిత్రబృందం తాజాగా ప్రకటించింది. టైటిల్‌తో పాటు విడుదల చేసిన ప్రచార వీడియో సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ సినిమాలో సంగీత్ శోభన్ మారుతి అనే పాత్రలో కనిపించనుండగా, అనస్వర రాజన్ శిరీష పాత్రలో ప్రేక్షకులను పలకరించనుంది. సాధారణ ప్రేమకథలా కాకుండా వీరిద్దరి మధ్య జరిగే ఓ అందమైన సంభాషణతో సినిమా కథ సాగుతుందనే సంకేతాలను మేకర్స్ ఇచ్చారు. అయితే ఈ చిత్రాన్ని ఆసక్తికరంగా "నాట్ ఎ లవ్ స్టోరీ" అంటూ ప్రమోట్ చేస్తున్నారు. దీంతో అసలు ఏ. టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియోలో సంగీత దర్శకుడు మిక్కీ జే మేయర్ అందించిన మెలోడీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గోదావరి నేపథ్యంలో సాగే ఈ అందమైన కథకు ఆయన సంగీతం మరింత బలంగా నిలుస్తుందని అభిమానులు భావిస్తున్నారు. ఫీల్‌గుడ్ సినిమాలకు సంగీతం ఎంత ముఖ్యమో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ నేపథ్యంలో మిక్కీ జే మేయర్ సంగీతం ఈ సినిమాకు అదనపు బలంగా మారే అవకాశం ఉంది. ఇక ఈ సినిమాలో సీనియర్ నటులు రావు రమేష్, రోహిణి, రఘుబాబు, అలీ, ఝాన్సీ, వినోద్ కుమార్, శివనారాయణ, శ్రీలక్ష్మి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.